జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | సోమవారం 6 జూలై 2026 | సంపుటి : 01 | సంచిక :173 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, విశేషం: మృగశిర కార్తె, సూర్యోదయం: 5:31 । సూర్యాస్తమయం: 6:33 చంద్రోదయం: 11:02 । చంద్రాస్తమయం: 10:38 తిథి: బహుళ షష్ఠి ఉ. 9:29 వరకు, తదుపరి సప్తమి, నక్షత్రం: పూర్వాభాద్ర మ. 12:51 వరకు, తదుపరి ఉత్తరాభాద్ర యోగం: సౌభాగ్యం మ. 1:30 వరకు, తదుపరి శోభ, కరణం: వణిజ ఉ. 9:29 వరకు, తదుపరి భద్ర రా. 9:06 వరకు, తదుపరి బవ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

## చంద్రబాబు హయాంలో
# పోలీసు వ్యవస్థ ప్రమాదకరం



- చంద్రబాబు హయాంలో పోలీసు వ్యవస్థ ప్రమాదకరంగా మారిందని జగన్ విమర్శ
- రాజకీయ ప్రత్యర్థులను అణచివేసేందుకే ఈ ధోరణి అని ఆరోపణ
- నిజమైన నేరాలను వదిలేసి సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెడుతున్నారని ధ్వజం
- ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని, రాజ్యాంగ హక్కులను కాలరాయడమేనని వ్యాఖ్య



## అయోధ్య రామమందిర విరాళాల కేసులో దోషులకు కఠిన శిక్ష పడాలి

- అయోధ్య రామ మందిర విరాళాల దుర్వినియోగం కేసు
- బీజేపీ- ఆర్ఎస్ఎస్‌పై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- ప్రతిపక్ష నేతల్ని విచారించాలని డిమాండ్ చేస్తున్న వీహెచ్‌పీ

## ఎన్ని అడ్డంకులు సృష్టించినా
# అభివృద్ధి ఆగదు

- ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే గొడ్డలి పార్టీ లక్ష్యం
- ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసేవారికి గొడ్డలి పార్టీ ఫండింగ్ చేస్తోంది
- నాతో పాటు పవన్‌ను దూషించే వారి వెనుక వైఎస్సార్సీపీ ఉంది
- మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు చిట్ చాట్
- గొడ్డలి పార్టీ హింస, బూతులను నమ్ముకుందని ఫ్యాక్షన్, రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తోంది



**అమరావతి**

గొడ్డలి పార్టీ నేతలు ప్రత్యేకంగా ఫండింగ్ చేసి మరీ ప్రభుత్వంపై నిత్యం దుష్ప్రచారం చేయిస్తున్నారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. తనతో పాటు పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేసేందుకు కొన్ని సామాజిక మాధ్యమాలకు పెద్ద ఎత్తున ఫండింగ్ ఇస్తున్నారని ఆరోపించారు. గొడ్డలి పార్టీ హింస, బూతులను నమ్ముకుందని ఫ్యాక్షన్, రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తోందని సీఎం ధ్వజమెత్తారు. మూడు రోజులుగా కుప్పంలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి స్వగృహంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు - మిగతా3లో

## కియా లాంటి మరిన్ని సక్సెస్ స్టోరీల కోసం
# ఎదురు చూస్తున్నాం




- కొరియాలో మంత్రి నారా లోకేశ్
- కొరియాలో నారా లోకేశ్ పర్యటన
- సియోల్ లో తెలుగు ఎన్నారైలతో భేటీ
- భారత్‌లో దక్షిణ కొరియాకు ఏపీ నమ్మకమైన భాగస్వామి అని హామీ
- ప్రవాసాంధ్రులంతా ఏపీకి బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని పిలుపు
- స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ (3ఎస్) మోడల్‌తో పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని వెల్లడి
- బలమైన రాష్ట్రాలతోనే బలమైన భారత్ సాధ్యమన్న లోకేశ్

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో కియా మోటార్స్ సాధించిన విజయం ఒక ఆదర్శమని, అలాంటి మరిన్ని విజయగాథలను సృష్టించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఏపీ ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఐటీ, సెమీకండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఏ రంగంలోనైనా కలిసి పనిచేసేందుకు ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని, భారత్‌లో దక్షిణ కొరియాకు అత్యంత నమ్మకమైన భాగస్వామిగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. తన కొరియా పర్యటనలో భాగంగా ఆదివారం సియోల్‌లో జరిగిన తెలుగు డయాస్పోరా సమావేశంలో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "కియా తమ ఫ్యాక్టరీ కోసం స్థలాన్ని అన్వేషిస్తున్నప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే స్పందించి, పారదర్శక విధానాలతో వేగవంతమైన - మిగతా3లో



## రామమందిర విరాళాల దోపిడీకి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లే బాధ్యత వహించాలి

- రామాలయ విరాళాల చోరీపై మండిపడ్డ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- ఈ దోపిడీకి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లే బాధ్యత వహించాలని డిమాండ్
- రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ మతాన్ని వాడుకుంటుంది
- ఎస్ఐఆర్, డీలిమిటేషన్‌ను వాడుకుంటూ బీజేపీ సర్కార్ 'ఓట్ చోరీ' చేయడానికి ప్రయత్నిస్తోంది

## గ్యాస్ సరఫరాపై అత్యవసర ఆంక్షలు ఎత్తివేత

- సహజవాయువు సరఫరాపై అత్యవసర ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేత
- హర్మూజ్ జలసంధి మీదుగా ఎల్ఎన్‌జీ నౌకల రాకపోకలు తిరిగి ప్రారంభం
- పశ్చిమాసియా సంక్షోభం కారణంగా మార్చి 9న ఈ ఆంక్షలు విధింపు
- తాజా నిర్ణయంతో పరిశ్రమలు, గ్యాస్ వినియోగదారులకు ఉపశమనం






## హర్మూజ్‌లో ప్రయాణించే నౌకలకు రుసుం..

- హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే నౌకలపై సేవా రుసుం వసూలు చేయనున్న ఇరాన్
- అమెరికాతో కుదిరిన 60 రోజుల ఉచిత ప్రయాణ గడువు ముగిశాక ఈ నిర్ణయం అమలు
- ఇవి టోల్ ఫీజులు కావని, భద్రతా సేవల కోసమే వసూలు చేస్తున్నామని వెల్లడి
- తమకు మద్దతిచ్చిన స్నేహ దేశాలకు రుసుములలో ప్రత్యేక రాయితీలు ఇస్తామని ప్రకటన



## అసంపూర్ణ బ్యారేజీతో
# అన్నదాతకు అవస్థలు

- వేల ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకం
- 125 ఏళ్ల కిందట కృష్ణా జిల్లా వత్సవాయి మండలం పోలంపల్లి వద్ద మునేరు వాగుపై 10 లక్షలతో ఆనకట్ట
- 2004లో పోలంపల్లి ఆనకట్టకు అనుకుని బ్రిడ్జి కమ్ బ్యారేజీ నిర్మాణానికి శంకుస్థాపన

**అమరావతి**

బ్యారేజీ కట్టేస్తామంటూ హడావుడి చేశారు. నీరిచ్చి రైతులను ఉద్ధరిస్తామంటూ ఊదరగొట్టారు. ఆగమేఘాలపై పనులు ప్రారంభించి అర్ధాంతరంగా వదిలేశారు. ఫలితంగా మునేరు వరద వచ్చిన ప్రతిసారీ ఆనకట్ట దెబ్బతినడం వేల ఎకరాల్లో పంటలను ముంచెత్తడం! నాటి పాలకులు, అధికారులు తీసుకున్న అనాలోచిత నిర్ణయం నేటికీ శాపంలా వెంటాడుతోంది. అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని మిగుల్చుతోంది. 125 ఏళ్ల కిందట సర్ ఆర్థర్ కాటన్ ఉమ్మడి ఏపీలోని కృష్ణా జిల్లా వత్సవాయి మండలం పోలంపల్లి వద్ద మునేరు వాగుపై రూ.10 లక్షలతో ఆనకట్ట నిర్మించారు. అప్పట్లో నిర్మించిన లోలెవల్ బ్యారేజీ ఆధారంగానే ఇప్పటికీ పెనుగంచిప్రోలు, నందిగామ, వత్సవాయి మండలాల్లో 25 వేల ఎకరాలకు నీరు అందుతోంది. మునేరుకి ఏటా జూన్, జులై, ఆగస్టు, సెప్టెంబర్‌లో భారీగా వరద వస్తూ ఉంటోంది. ఈ సమయంలో 10 టీఎంసీల నీరు కృష్ణా నది ద్వారా సముద్రంలో కలుస్తోంది. - మిగతా3లో



## ఎన్నికల బరిలోకి ప్రశాంత్ కిశోర్

- బీజేపీ కంచుకోట నుంచి పోటీ
- బీహార్ బంకిపూర్ అసెంబ్లీ ఉపఎన్నికలో పోటీకి దిగుతున్న ప్రశాంత్ కిశోర్
- దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న నియోజకవర్గం ఇది
- కిశోర్‌కు మద్దతు ప్రకటించిన కాంగ్రెస్, ఆర్జేడీ నిర్ణయంపై ఉత్కంఠ
- జులై 30న పోలింగ్, ఆగస్టు 3న ఓట్ల లెక్కింపు

# రామమందిర విరాళాల దోపిడీకి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లే బాధ్యత వహించాలి



అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లే కారణమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. అధికారాన్ని నిలుపుకోవడానికి ఎస్ఐఆర్, డీలిమిటేషన్‌ను వాడుకుంటూ బీజేపీ సర్కార్ 'ఓట్ చోరీ' చేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని వాడుకోవడమే కాకుండా, ఎన్నికల అవకతవకల ద్వారా ప్రజాస్వామ్య సంస్థలను కూడా బలహీనపరుస్తోందని మండిపడ్డారు. కర్ణాటకలోని చిక్కబళ్లాపురలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని మల్లికార్జున ఖర్గే ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేంద్రంలోని అధికార ఎన్‌డీఏ సర్కార్‌పై తీవ్ర విమర్శనాస్త్రాలు సంధించారు. "అయోధ్యలో దేవుడి పేరుతో ఎంత దోపిడీ జరుగుతోందో మీరు చూశారు. అయోధ్యలో ఏం జరిగింది? పేదవాళ్లు విరాళాలను దుర్వినియోగం చేశారా? దళితులు చేశారా? రైతులు చేశారా? ఎవరూ కాదు. ఆర్ఎస్ఎస్, బీజేపీలతో సంబంధం ఉన్నవారే ఈ దోపిడీ చేశారు. అయోధ్య రామ మందిరంలో సుమారు రూ. 20,000 కోట్ల విలువైన ఆస్తులను దోచుకున్నారు. రామ మందిరానికి విరాళంగా ఇచ్చిన బంగారం, వెండి, చివరికి ఇటుకలను కూడా దోచుకున్నారు. ప్రతిరోజూ దేవుడి నామం జపిస్తారు. కానీ దేవుడి పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారు. "

**పాలనపై కాకుండా ఎన్నికలపైనే బీజేపీ దృష్టి : ఖర్గే**

బంగాల్, మహారాష్ట్ర, హరియాణా, అసోం వంటి రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ద్వారా బీజేపీ 'ఓట్ చోరీ'కి పాల్పడిందని ఖర్గే ఆరోపించారు. అధికారంలో కొనసాగడానికి కమలం పార్టీ రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్వినియోగం చేస్తోందన్నారు. బీజేపీ/ఆర్ఎస్ఎస్ ఓట్లను చోరీ చేస్తున్నాయని దుయ్యబట్టారు. దేవుడి సంపదను దోచుకుంటున్నాయని విమర్శించారు. ఇటువంటి దుర్వినియోగాన్ని నివారించడానికి బాబాసాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు, ఒకే దేశం- ఒకే ఎన్నిక బిల్లు వంటి వాటిని సభ ముందుకు తీసుకురావాలని బీజేపీ చూస్తోందన్నారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, ఆహార భద్రతా చట్టం వంటి సంక్షేమ చర్యలను ఎన్‌డీఏ సర్కార్ బలహీనపరుస్తోందని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వం పరిపాలనపై కాకుండా కేవలం ఎన్నికలపైనే దృష్టి సారిస్తోందని ఎద్దేవా చేశారు.

"రాబోయే వర్షాకాల సమావేశాల్లో బీజేపీ డీలిమిటేషన్ బిల్లును తీసుకురావాలనుకుంటోంది. డీలిమిటేషన్ ద్వారా తమకు అనుకూలమైన రీతిలో పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాలను మార్చాలనుకుంటోంది. బీజేపీ ఇప్పటికే అసోంలో డీలిమిటేషన్ చేసింది. ఇప్పుడు దేశవ్యాప్తంగా దీనిని అమలు చేయాలని చూస్తోంది. కాంగ్రెస్ ఒకసారి దీనిని వ్యతిరేకించి, దానిని ఉపసంహరించుకునేలా బీజేపీని ఒత్తిడి చేసింది. అంబేడ్కర్ ఆధునిక భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు రూపశిల్పి. బాబాసాహెబ్ అంబేడ్కర్ 140 కోట్ల మంది భారతీయుల తలరాతను రాశారు. ఆయన లేకపోయి ఉంటే దళితులకు రాజకీయ హక్కులు, విద్య, ప్రాతినిధ్యం లభించేవి కావు. అంబేడ్కర్ వల్లే ప్రతి భారతీయుడికి ఓటు హక్కు లభించింది. రాజ్యాంగ విలువలు బలహీనపడితే ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం ప్రమాదంలో పడుతుంది. రాజ్యాంగాన్ని ప్రజలు పరిరక్షించాలి. ఏ పేదవాడూ ఆకలితో ఉండకూడదనేది మన లక్ష్యం కావాలి. ప్రజలకు పని, ఆహారం, గౌరవం ఇవ్వాలి. కానీ బీజేపీ కేవలం ఓట్ల గురించే ఆలోచిస్తోంది"

**విరాళాల చోరీపై మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు : మాణికం ఠాగూర్?**

అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు మాణికం ఠాగూర్? ప్రశ్నించారు. రామమందిర విరాళాలకు సంబంధించి ఆర్థిక కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ఈ అంశంపై ప్రధాని మోదీ ఇంతవరకు ఎందుకు స్పందించలేదని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ ఆలయాలను ఉపయోగించి నిధులు సేకరిస్తున్నాయని విమర్శించారు.

**వీహెచ్‌పీది రాజకీయ ప్రేరేపిత లేఖ : ఆప్**

రామ మందిరంలో విరాళాల చోరీ గురించి ప్రతిపక్షాలు చేసే ఆరోపణలను కూడా పరిశీలించాలని విశ్వ హిందూ పరిషత్ అంతర్జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్ అయోధ్య పోలీసులకు లేఖ రాయడంపై ఆప్ స్పందించింది. ఈ లేఖను రాజకీయ ప్రేరేపితమైనదిగా అభివర్ణించింది. శ్రీరాముడికి సంబంధించిన విషయాల్లో కూడా వివక్ష ఎందుకు? అని ప్రశ్నించింది. ఈ మేరకు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ వ్యాఖ్యానించారు.

**బీజేపీపై ఉద్ధవ్ ఫైర్**

అయోధ్య రామ మందిరంలో విరాళాల దుర్వినియోగంపై శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే ఆదివారం 'రామ రక్ష' ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అధికార బీజేపీయే లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. దోపిడీకి పాల్పడే హిందువులే అధికారంలో ఉన్నారని కాషాయపార్టీని ఉద్దేశించి ఆరోపించారు. రామాలయ విరాళాల చోరీపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. హిందుత్వను దుర్వినియోగం చేసి ఎవరైనా ఆలయాన్ని దోచుకుంటే, హిందువులు వారిని వదిలిపెట్టరని హెచ్చరించారు. "దోపిడీకి పాల్పడే హిందువులు దేశంలో అధికారంలో ఉండటం దురదృష్టకరం. ఒక దొంగను తన దోపిడీ గురించి విచారణ జరపమని అడగలేం. అయోధ్యలో విరాళాల చోరీ ట్రైలర్ మాత్రమే. కాశీ, మథుర ఇంకా చాలా మిగిలే ఉన్నాయి. కాశీ, మథురలో ఏం జరుగుతుందోనని నేను ఆందోళన చెందుతున్నాను. మేము ధైర్యవంతులం. దేశాన్ని ప్రేమించే హిందువులం, కానీ మూర్ఖులం కాదు" అని ఉద్ధవ్ పేర్కొన్నారు.

# అయోధ్య రామమందిర విరాళాల కేసులో దోషులకు కఠిన శిక్ష పడాలి

అయోధ్య రామ మందిర విరాశాల అవకతవకలపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్? (ఆర్ఎస్ఎస్) అధినేత ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన తీవ్రంగా ఖండించదగినదని, దోషులను కఠినంగా శిక్షించాలని ఈ సంస్థ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే చేసిన ప్రకటననే ఆయన బలపరిచారు. ఇంతకు మించి అదనపు వ్యాఖ్యలు చేయడానికి ఆయన నిరాకరించారు. 'సన్మార్గ్? మైండ్ వెల్నెస్?' ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా విలేకరులతో మాట్లాడిన ఆయన, ఒక రోజు క్రితం ఆర్ఎస్ఎస్ విడుదల చేసిన అధికారిక ప్రకటనను చూడాలని కోరారు.



శుక్రవారం హోసబలే మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "తరాల పోరాటాలు, కోట్ల మంది రామభక్తుల అంకిత భావం, త్యాగం, బలిదానాల వల్ల శ్రీరామ జన్మభూమిపై నిర్మించిన ఈ అద్భుత ఆలయం యావత్ హిందూ సమాజానికి భక్తి, శ్రద్ధ, విశ్వాసాలకు కేంద్రంగా మారింది. అయితే ఈ ఆయోధ్య రామమందిరంలో ఉంచిన విరాళాల దొంగతనం ఒక దురదృష్టకర ఘటన. ఇది మొత్తం సమాజం, రామభక్తుల మనోభావాలను, భక్తిని గాయపరిచింది. మనందరినీ ఎంతగానో గాయపరిచింది. ఇది తీవ్రంగా ఖండించదగినది. కనుక దర్యాప్తులో దోషులుగా తేలిన ఎవరికైనా కఠినమైన శిక్ష పడేలా చూడడం అత్యవసరం" అని అన్నారు. మరోవైపు అయోధ్య రామ మందిరం విరాళాల దుర్వినియోగం ఆరోపణల కేసు రాజకీయంగా మరింత వేడెక్కుతోంది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ తాజాగా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. మరోవైపు విశ్వ హిందూ పరిషత్ (ఎవ్హా) ప్రతిపక్ష నేతలు చేసిన ఆరోపణలపైనా దర్యాప్తు జరపాలని డిమాండ్ చేసింది. దీంతో ఈ కేసు రాజకీయంగా కొత్త మలుపు తిరిగింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆదివారం రోజు మీడియాతో మాట్లాడుతూ బీజేపీపై విరుచుకుపడ్డారు. బీజేపీ రాజకీయ వ్యూహం ఇప్పుడు 'ఓటు చోరీ, సీటు చోరీ, చందా చోరీ' గా మారిందని విమర్శించారు. అయోధ్య రామ మందిరం కోసం భక్తులు సమర్పించిన వేల కోట్ల రూపాయల విరాళాల్లో భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటివరకు స్పందించకపోవడం ఆశ్చర్యకరమని అన్నారు.

రామ మందిరం నిర్మాణానికి రాజకీయంగా క్రెడిట్ తీసుకున్న నాయకులు ఇప్పుడు ఈ ఆరోపణలపై ఎందుకు మౌనం వహిస్తున్నారని జైరాం రమేశ్ ప్రశ్నించారు. ' రామ మందిరం నిర్మాణం, అలాగే 2024 జనవరి 22న రామ మందిరం ప్రారంభోత్సవ ఘనతను తమ ఖాతాలో వేసుకున్న ప్రధాన మంత్రి- ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అయోధ్యను కోల్పోయినప్పటికీ- దీనిపై ఏదైనా ప్రకటన చేస్తారని మేం ఆశిస్తున్నాం. కానీ వారు పూర్తిగా మౌనంగానే ఉన్నారు.' అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ఈ కేసును సిట్టింగ్ సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని, నిందితులపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ 'చందా దో.. ధందా లో' అనే విధానమే బీజేపీ రాజకీయ సంస్కృతిలో భాగమని ఆరోపించారు. ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని సుప్రీం కోర్టు రద్దు చేసిందని, విరాళాల రాజకీయాలు బీజేపీ డీఎన్ఏలో భాగమని ఆయన ఆరోపించారు.

**'ప్రతిపక్ష నేతల్నీ విచారించాలి- ఆధారాలు లేకుంటే'**

ఇక ఇదే సమయంలో విశ్వ హిందూ పరిషత్ అంతర్జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్ మరో కీలక డిమాండ్ చేశారు. రామ మందిరం విరాళాల దుర్వినియోగం కేసుపై బహిరంగంగా ఆరోపణలు చేసిన ప్రతిపక్ష నేతల్ని కూడా దర్యాప్తు అధికారులు విచారించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, సమాజ్ వాదీ పార్టీ నేత రామ్ గోపాల్ యాదవ్ చేసిన వ్యాఖ్యల నిజానిజాల్ని పరిశీలించాలని సూచించారు. ఈ నేతలు తమ ఆరోపణలకు తగిన ఆధారాలు సమర్పిస్తే వాటిని దర్యాప్తులో భాగంగా పరిగణించాలని, ఆధారాలు లేకుండా ప్రజల్ని తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేసి ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని అలోక్ కుమార్ తన లేఖలో పేర్కొన్నారు.

**అన్ని కోణాల్లో సిట్ విచారణ**

ఈ కేసులో యూపీ సర్కార్ ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (రా×ు) విచారణను కొనసాగిస్తోంది. సిట్ ప్రాథమిక నివేదిక ఆధారంగా జూన్ 25న ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, ఇప్పటివరకు 8 మందిని అరెస్ట్ చేశారు. నిందితుల్లో ఆరుగురి వద్ద నుంచి సుమారు రూ. 80 లక్షల వరకు నగదు, కొంత విదేశీ కరెన్సీ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. మరోవైపు తీర్థ క్షేత్ర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్, మాజీ ట్రస్టీ అనిల్ మిశ్రా ఇప్పటికే తమ పదవులకు రాజీనామాలు చేశారు. కేసుపై అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యుడు మహంత్ దినేంద్ర దాస్ మహారాజ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి దోషులెవరైనా కఠినంగా శిక్షించాలని అన్నారు. రామ మందిరం విరాళాల దుర్వినియోగం అత్యంత తీవ్రమైన నేరమని పేర్కొన్న ఆయన, ఆలయంలో పూజా కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతున్నాయన్నారు. విరాళాల నిర్వహణలో పారదర్శకతను మరింత బలోపేతం చేశామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుండగా, రాజకీయ ఆరోపణలు- ప్రత్యారోపణలు మరింత వేడెక్కుతున్నాయి.

# భారీ వర్షాలతో ముంబయి అతలాకుతలం

ముంబయిని భారీ వర్షాలు, ఈదురుగాలులు అతలాకుతలం చేస్తున్నాయి. దీనితో ఆదివారం ఇండిగోకు చెందిన నాలుగు విమానాలు రద్దు కాగా, వివిధ సంస్థలకు చెందిన 13 ల్యాండింగ్ విమానాలను సమీపంలోని విమానాశ్రయాలకు దారి మళ్లించామని, అవి సురక్షితంగా ముంబయిలోనే ల్యాండ్? అయ్యాయని అధికారిక వర్గాలు తెలిపాయి. భారీ వర్షాలు, ఈదురు గాలుల వల్ల ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరాల్సిన 90 శాతం విమానాలు గంటకు పైగా ఆలస్యంగా నడుస్తున్నాయి. రావాల్సిన విమానాల్లో 45 శాతం ఆలస్యంగా నడుస్తున్నాయి. దీనితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదానీ గ్రూప్?, ఎయిర్?పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) సంయుక్తంగా ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సదరు ఎయిర్‌పోర్టు అధికారులు ఇవాళ ఒక ప్రకటన విడుదల చేశారు. "ఉదయం సుమారు 10.17 గంటల సమయంలో గంటకు 42 నాట్స్ వేగంతో వీచిన బలమైన గాలులు, భారీ వర్షం కారణంగా విజిబిలిటీ తగ్గింది. ఈ ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల రన్?వే కార్యకలాపాలు ప్రభావం చూపాయి. నియమ, నిబంధనల ప్రకారం, ప్రయాణికులు, విమానాలు, గ్రౌండ్ సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకొని రన్?వే కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశాం" అని తెలిపింది. వాతావరణ పరిస్థితులు మెరుగుపడిన తర్వాత, ఒక గంట వ్యవధిలోనే రన్?వేపై సాధారణ కార్యకలాపాలు మళ్లీ ప్రారంభమైనట్లు వారు తెలిపారు. రద్దు అయిన నాలుగు ఇండిగో విమానాల్లో 6ఈ 395 (దిల్లీ-ముంబయి), 6ఈ 5273 (ముంబయి-ఇండోర్), 6ఈ 552 (ఇండోర్-ముంబయి), 6ఈ 6613 (ముంబయి-దిల్లీ) ఉన్నట్లు సమాచారం. ఎయిర్? ట్రాఫిక్ కంట్రోల్? (ఏటీసీ) వర్గాల సమాచారం ప్రకారం, ఈ విమానాశ్రయం రోజుకు 980 నుంచి 1000 విమానాల రాకపోకలను నిర్వహిస్తుంది. ఇక్కడ గంటకు సగటున 48 విమానాల రాకపోకలు జరుగుతుంటాయి.

**అంబానీ కాన్వాయ్‌కు తప్పిన ప్రమాదం**

ప్రముఖ వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ కాన్వాయ్?కు ఆదివారం పెను ప్రమాదం తప్పింది. పశ్చిమ శివారులోని బంద్రా ప్రాంతంలో ఒక భారీ చెట్టు అంబానీ కాన్వాయ్ ముందే కూలిపోయింది. దీనితో అందులోని వారికి పెను ప్రమాదం తప్పింది. చెట్టు కూలడంతో కాసేపు ట్రాఫిక్? జామ్ ఏర్పడింది. అయితే అధికారులు సదరు చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేసింది. కుర్లాలోని కమాని ప్రాంతంలోని నవపాడలో ఒక చెట్టు కూలడంతో 63 ఏళ్ల యూనస్ కుందవాలా మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నవపాడలోని బీఎంసీ పాఠశాల సమీపంలోని గోమ్స్ గౌన్ బిల్డింగ్ ఏరియాలో ఈ ప్రమాదం జరిగింది.

## హర్మూజ్‌లో ప్రయాణించే నౌకలకు రుసుం.. మిత్రదేశాలకు ఇరాన్ రాయితీ!



ప్రపంచ ఇంధన వాణిజ్యంలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో ప్రయాణించే వాణిజ్య నౌకలపై సేవా రుసుములు వసూలు చేయనున్నట్లు ఇరాన్ ప్రకటించింది. అమెరికాతో కుదుర్చుకున్న 60 రోజుల ఉచిత ప్రయాణ ఒప్పందం ముగిసిన తర్వాత ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. అయితే, కష్టకాలంలో తమకు మద్దతుగా నిలిచిన స్నేహపూర్వక దేశాలకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తామని తెలిపింది. చైనాలోని ఇరాన్ రాయబారి అబ్దొల్‌రెజా రహ్మానీ ఫజ్లీ శనివారం బీజింగ్‌లో జరిగిన వరల్డ్ పీస్ ఫోరంలో ఈ వివరాలు వెల్లడించారు. ఈ రుసుములను టోల్ ఫీజుగా పరిగణించరాదని, నౌకల భద్రత, ట్రాఫిక్ పర్యవేక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి సేవలు అందించినందుకు మాత్రమే వసూలు చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ కొత్త ఏర్పాట్ల కోసం ఒమన్‌తో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. "హర్మూజ్ మా ప్రాదేశిక జలాల్లో భాగం కాబట్టి, మేము కచ్చితంగా సేవా రుసుములను వసూలు చేస్తాం" అని ఆయన అన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో అమెరికా-ఇరాన్ మధ్య జరిగిన యుద్ధం తర్వాత ఇరు దేశాల మధ్య సయోధ్య కుదిరింది. ఇందులో భాగంగా 60 రోజుల పాటు హర్మూజ్ జలసంధిలో నౌకల ఉచిత ప్రయాణానికి జూన్ మధ్యలో ఒప్పందం కుదిరింది. అయితే, ఈ జలసంధిలో ఎలాంటి రుసుములను అంగీకరించబోమని, అంతర్జాతీయ నౌకాయానానికి స్వేచ్ఛగా అందుబాటులో ఉండాలని అమెరికా వాదిస్తోంది. యుద్ధ సమయంలో ఇరాన్ ఈ జలసంధిని మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడి ధరలు పెరిగాయి. కాల్పుల విరమణ తర్వాత రాకపోకలు పునఃప్రారంభమయ్యాయి. ఇరాన్ తాజా నిర్ణయం ప్రపంచ షిప్పింగ్ ఖర్చులు, చమురు ధరలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని అంతర్జాతీయ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.



## ఎన్నికల బరిలోకి ప్రశాంత్ కిశోర్

ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నారు. బీహార్‌లోని బంకిపుర్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉపఎన్నికలో ఆయన పోటీ చేయనున్నట్టు జన్ సురాజ్ పార్టీ (జేఎస్ పీ) చీఫ్ మనోజ్ భారతి ఆదివారం ప్రకటించారు. దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న ఈ స్థానం నుంచి కిశోర్ బరిలో దిగుతుండటంతో ఆయన రాజకీయ అరంగేట్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. గతంలో ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లడంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైంది. బంకిపుర్ స్థానంలో బీజేపీ దశాబ్దాలుగా వరుస విజయాలు సాధిస్తోంది. ఈ సందర్భంగా ప్రశాంత్ కిశోర్ మాట్లాడుతూ, పార్టీ పూర్తి విశ్వాసంతో, శక్తియుక్తులతో ఈ ఉపఎన్నికలో పోరాడుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాలకు ఈ విజయమే పునాది వేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "గత నాలుగేళ్లుగా జన్ సురాజ్ నా జీవితంగా మారింది. బీహార్‌లో మార్పు లక్ష్యం నెరవేరే వరకు ఇదే నా ధ్యేయం. బంకిపుర్ ఉపఎన్నికలో పోటీ చేసే బాధ్యతను ఆ లక్ష్యం దిశగా ఒక అడుగుగా భావిస్తున్నాను" అని కిశోర్ తెలిపారు. తనపై నమ్మకముంచిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బంకిపుర్ ఉపఎన్నికకు జులై 30న పోలింగ్ జరగనుండగా, ఆగస్టు 3న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో కిశోర్‌కు మద్దతిస్తామని కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. అయితే, బీజేపీ కంచుకోటను బద్దలుకొట్టే ప్రయత్నంలో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) కూడా పీకేకు మద్దతు ఇస్తుందా లేదా అన్న దానిపై ఉత్కంఠ




నెలకొంది.

## గ్యాస్ సరఫరాపై అత్యవసర ఆంక్షలు ఎత్తివేత

సహజవాయువు సరఫరాపై విధించిన అత్యవసర ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. పశ్చిమాసియా నుంచి హర్మూజ్ జలసంధి ద్వారా ద్రవీకృత సహజవాయువు (ఎల్ఎన్‌జీ) రవాణా తిరిగి సాధారణ స్థితికి చేరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ శనివారం ప్రకటించింది. ఈ మేరకు 'నేచురల్ గ్యాస్ (సరఫరా నియంత్రణ) ఆర్డర్, 2026'ను సవరించినట్లు తెలిపింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా హర్మూజ్ జలసంధి మార్గంలో ఎల్ఎన్‌జీ నౌకల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో సరఫరా సంస్థలు 'ఫోర్స్ మేజర్' ప్రకటించాయి. ఈ నేపథ్యంలో, ఈ ఏడాది మార్చి 9న కేంద్రం అత్యవసర నిబంధనలను అమల్లోకి తెచ్చింది. దేశీయ గ్యాస్, దిగుమతి చేసుకున్న ఎల్ఎన్‌జీని గృహ అవసరాల (పీఎన్‌జీ), రవాణా రంగం (సీఎన్‌జీ), ఎల్పీజీ ఉత్పత్తి, ఎరువుల కర్మాగారాల వంటి కీలక రంగాలకు మాత్రమే కేటాయించింది. పెట్రోకెమికల్స్, విద్యుత్ ప్లాంట్ల వంటి ప్రాధాన్యత లేని రంగాలకు సరఫరాలో కోతలు విధించింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో కాల్పుల విరమణ అమలు, శాంతి చర్చలు జరుగుతుండటంతో పరిస్థితులు చక్కబడ్డాయని, సముద్ర మార్గంలో రవాణా సాధారణ స్థితికి చేరుకుందని మంత్రిత్వ శాఖ వివరించింది. అందుకే, అత్యవసర చర్యలు ఇక అవసరం లేదని పేర్కొంది. సంక్షోభ సమయంలో విధించిన మూడు అత్యవసర నిబంధనల్లో ఇది చివరిది. ఇప్పటికే రిఫైనరీలు ఎల్పీజీ ఉత్పత్తిని పెంచాలన్న ఆదేశాలను, బల్క్ డీజిల్ అమ్మకాలపై ఆంక్షలను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. తాజా నిర్ణయంతో

# అసంపూర్ణ బ్యారేజీతో అన్నదాతకు అవస్థలు

-మొదటిపేజీ తరువాయి

వృథాగా పోతున్న నీటిలో కనీసం ఒక ౹వీజ నీటిని నిల్వ చేసేలా 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జలయజ్ఞంలో భాగంగా పోలంపల్లి ఆనకట్టకు ఆనుకుని బ్రిడ్జి కమ్ బ్యారేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మొదట్లో రూ.5 కోట్లతో పనులు మొదలుపెట్టారు. డ్యాం నిర్మించే ప్రదేశం తెలంగాణ సరిహద్దులో ఉండటంతో రాకపోకలకు వీలుగా బ్యారేజీ కట్టాలని నిర్ణయించారు. ఎలాంటి ఉపయోగం లేకున్నా కృష్ణా - ఖమ్మం జిల్లాలను అనుసంధానం చేస్తామంటూ అంచనాలు భారీగా పెంచేశారు. ఈ అనాలోచిత నిర్ణయం అసలుకే ఎసరు పెట్టింది.

పొలాలను ముంచెత్తుతూ : రూ.35 కోట్లతో నాలుగేళ్ల పాటు పనులు చేశారు. కాంక్రీట్ డ్యాం, బ్యారేజీ నిర్మాణం, దానికి అనుసంధానంగా మట్టికట్ట నిర్మాణాన్ని తలపెట్టారు. అయితే బ్యారేజీకి 60 గేట్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా కేవలం 21 కానాలు నిర్మించారు. గేట్లు కూడా పెట్టకుండా మధ్యలో



వదిలేశారు. ఇప్పుడు ఆ అరకొర బ్యారేజీ రైతుల పాలిట శాపంగా మారింది. ఏటా వరదలు వచ్చిన ప్రతిసారీ లక్షల క్యూసెక్కుల వరద నీరు మట్టికట్ట కారణంగా వెనక్కి తన్ని అటు తెలంగాణ, ఇటు ఆంధ్రావైపు పొలాలను ముంచెత్తుతోంది.

2012లో వచ్చిన భారీ వరదలకు కరకట్టకు తెలంగాణ వైపు 120 మీటర్ల గండి పడి 50 ఎకరాలకు పైగా సాగు భూములు కోతకు గురయ్యాయి. ఆ ప్రాంతంలో కొండలు లేకున్నా అనువుకాని ప్రదేశమైనా అనాలోచితంగా బ్యారేజీ నిర్మాణం చేపట్టడమే ఈ పరిస్థితికి కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రయోజనం శూన్యం : 125 ఏళ్ల నాటి పోలంపల్లి ఆనకట్ట బ్యారేజీ నిర్మాణం తర్వాత వరదల తాకిడికి బలహీనపడింది. చాలా వరకు కాంక్రీట్ గోడ కొట్టుకుపోయింది. భారీ వరద నీటి వల్ల గండ్లు పడి ఊర్లకు ఊర్లను ముంచెత్తుతోంది. నీరు తెలంగాణ వైపు మళ్లకుండా ప్రధాన కాలువ వైపు వచ్చేలా రైతులు చందాలు వేసుకుని మునేరులో నిలువుగా మట్టి, రాళ్లతో కట్టలు ఏర్పాటు చేస్తున్నారు. అయితే వరదలు రాగానే కట్టలు కొట్టుకుపోవడంతో ప్రయోజనం శూన్యం.

సమస్య పరిష్కరించాలంటే ఆనకట్ట బాగు చేయటానికి ముందే అవసరం లేని బ్యారేజీని తొలగించాలని గండ్లు పూడ్చాలని రైతులు కోరుతున్నారు. పాత లోలెవల్ బ్యారేజీని పటిష్టం చేయాలంటున్నారు.

# రాజధాని చుట్టూ మరోసారి రగడ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అంశం మరోసారి రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చగా మారింది. రాజధాని అభివృద్ధిని వేగవంతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుండగా, ప్రతిపక్షం నుంచి వస్తున్న రాజకీయ వ్యాఖ్యలు కొత్త చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా రాజధాని భవిష్యత్తుపై వస్తున్న ప్రకటనలు పెట్టుబడిదారులు, వ్యాపార వర్గాలు, ప్రజల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ) అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో నిలిచిపోయిన అనేక అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించడంతో పాటు, దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నాలు ప్రభుత్వం కొనసాగిస్తోంది. మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య కేంద్రాలు, విద్యా సంస్థల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. అయితే ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన “మావిగన్” వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు కారణమయ్యాయి. ఈ ప్రకటనతో రాజధాని అంశం మరోసారి ప్రధాన రాజకీయ అజెండాగా మారింది. ఈ పరిణామాలు అమరావతి అభివృద్ధిపై ప్రభావం చూపే అవకాశం ఉందని కొందరు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా పెట్టుబడుల విషయంలో అనిశ్చితి నెలకొనే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ప్రస్తుతం అమరావతిలో పరిశ్రమలు, ఐటీ సంస్థలు, వ్యాపార సంస్థలు పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయి. కానీ రాజధానిపై తరచూ రాజకీయ వివాదాలు కొనసాగితే కొంతమంది పెట్టుబడిదారులు నిర్ణయాలు వాయిదా వేసే పరిస్థితి ఏర్పడవచ్చని పరిశీలకులు చెబుతున్నారు. పెట్టుబడులకు స్థిరమైన వాతావరణం చాలా అవసరమని వారు సూచిస్తున్నారు. రియల్ ఎస్టేట్ రంగంపై కూడా ఈ తరహా రాజకీయ చర్చల ప్రభావం ఉండొచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో రాజధాని అంశంపై వచ్చిన వివిధ నిర్ణయాల కారణంగా నిర్మాణ రంగం మందగించిన పరిస్థితులు కనిపించాయి. ప్రస్తుతం తిరిగి నిర్మాణ కార్యకలాపాలు వేగం పుంజుకుంటున్న సమయంలో మరోసారి అనిశ్చితి ఏర్పడితే అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రభావం పడే అవకాశాన్ని కొందరు ప్రస్తావిస్తున్నారు. అమరావతి పరిసర ప్రాంతాల్లో వ్యాపార కార్యకలాపాలు కూడా క్రమంగా విస్తరిస్తున్నాయి. కొత్త సంస్థలు, సేవా రంగ సంస్థలు, వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమవుతున్నాయి. ఇలాంటి సమయంలో రాజకీయ ప్రకటనలు వ్యాపార నిర్ణయాలపై ప్రభావం చూపకుండా ప్రభుత్వం విశ్వాసాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, ప్రజల్లో నమ్మకాన్ని మరింత బలపరిచే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయనే సందేశాన్ని స్పష్టంగా చేరవేయడం, రాజధాని నిర్మాణంపై దీర్ఘకాలిక ప్రణాళికలను ప్రజలకు వివరించడం కూడా కీలకమని చెబుతున్నారు. మొత్తంగా చూస్తే అమరావతి అంశం కేవలం రాజకీయ చర్చకు మాత్రమే పరిమితం కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలతో ముడిపడి ఉంది. అందువల్ల రాజకీయ విభేదాల కంటే అభివృద్ధి,



స్థిరత్వం, ప్రజల విశ్వాసానికి ప్రాధాన్యం ఇచ్చే నిర్ణయాలే రాష్ట్ర భవిష్యత్తుకు మరింత ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### విజయసాయిరెడ్డి సలహాలు

ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి వర్సెస్ మావిగన్ చర్చ తెరపైకి వచ్చింది. 2029 ఎన్నికల్లో మావిగన్ ఎజెండాతో ప్రజల్లోకి వెళతామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వ్యాఖ్యలతో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. కూటమి పార్టీలు కూడా అప్పుడు మూడు రాజధానులు, ఇప్పుడు మావిగన్ పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్నారని జగన్‌కు కౌంటర్ ఇస్తున్నాయి. తాజాగా అమరావతి వర్సెస్ మావిగన్ అంశంపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పందించారు. ఈ రెండు అంశాలపై తన అభిప్రాయాలను చెప్పుకొచ్చారు. టీడీపీ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మాత్రమేనని చెబుతోందని.. వైఎస్సార్‌సీపీ మావిగన్ అంటోందని.. ఒక బాధ్యత కలిగిన ఒక పౌరుడిగా రెండు రాజకీయపార్టీలు చేస్తున్న భిన్న అర్థరహిత వాదనలు చూసిన తర్వాత తన అభిప్రాయాలను అందరితో పంచుకుంటున్నాను అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిని ఎక్కడ ఏర్పాటుచేయాలనే అంశంపై గతంలో శివరామకృష్ణన్ కమిటీ ఇచ్చిన నివేదికను వీరంతా ఎందుకు పక్కన పెట్టారని ప్రశ్నించారు విజయసాయిరెడ్డి. 2014లో రాష్ట్ర విభజన జరిగిందని.. 12 ఏళ్లు అవుతున్నా సరే ఇంకా రాజధాని ఎక్కడ ఉండాలనే చర్చ జరుగుతోందని.. ఇది అందరూ సిగ్గుపడాల్సిన విషయమన్నారు. రాష్ట్రం విడిపోయిన 15 ఏళ్ల తర్వాత.. అంటే 2029లో మరోసారి సార్వత్రిక ఎన్నికలు రానున్నాయని.. ఆ ఎన్నికల్లో కూడా రాజధాని ఎక్కడ ఉండాలో ప్రజలు మరోసారి నిర్ణయించాలా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో రాజధాని పేరుతో చేస్తున్న ఈ పొలిటికల్ ఫుట్‌బాల్ మ్యాచ్‌ను ఆపేయాల్సిన బాధ్యత అన్ని పార్టీల మీదా ఉందా? లేదా? అన్నారు. అమరావతిలో మొదటి విడతలో ల్యాండ్ పూలింగ్‌కు రైతులకు భూములు ఇచ్చారని.. కానీ ఇప్పటికీ వారికి ప్లాట్లు అప్పగించలేదని, అసలు కేటాయింపులు చేయలేదని.. దీనిని ఎలా సమర్థించుకుంటారని.. లక్ష ఎకరాలు రాజధానికి ఏం చేసుకుంటారని ప్రశ్నించారు విజయసాయిరెడ్డి. వీజీటీఎం కాన్సెప్ట్ (విజయవాడ?గుంటూరు?తెనాలి?మంగళగిరి) విభజన చట్టంలోనే ఉందని.. ఈ ప్రాంతం అంతటికీ రాజధాని భవనాలను విస్తరిస్తే అందులో పోయేది ఏం ఉంటుందని ప్రశ్నించారు విజయసాయి. ప్రధానంగా రాజధాని నిర్మాణం పేరుమీద అవినీతి జరుగుతోందని.. కూటమి ప్రభుత్వం రాజధాని కోసం ఏకంగా రూ.50 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నార విజయసాయి. అమరావతిలో జరుగుతున్న ప్రతి నిర్మాణంలో భారీగా నిర్మాణ వ్యయాన్ని పెంచి చూపించారని ఆరోపించారు. దీన్ని బట్టి రాజధానిలో అవినీతికి పథకం వేస్తున్నారని.. అందుకే అమరావతి అనే అందమైన పేరు పెట్టారన్నారు. అమరావతిని దేవతల రాజధాని అంటూ బ్రహ్మాండమైన అబద్ధపు బ్రాండింగ్ ఇచ్చారన్నారు. నేరుగా అధికారంలో ఉన్న వారు ఈ దేవతల రాజధాని బ్రాండింగ్ వాడుకుంటూ 25 నుంచి 30 శాతం డబ్బును లంచాలుగా తీసుకుంటున్నారని ఆరోపించారు. వాస్తవానికి అమరావతిలో ఉన్న అమరేశ్వరుడి ఆలయం, బుద్ధ విగ్రహం ఉన్న అమరావతికి.. ఇప్పుడు నిర్మాణం చేస్తున్న బిల్డింగులు ఉన్న ప్రాంతం 50 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. అమరావతి దైవ క్షేత్రం, కృష్ణమ్మ ప్రవహిస్తున్న క్షేత్రం అయితే.. ఈ అమరావతి అవినీతి పారుతున్న క్షేత్రం అని ఘాటుగా స్పందించారు.'అమరావతి బిల్డింగుల నిర్మాణానికి ఏకంగా రూ 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నప్పుడు అందులో 25?30 శాతం అవినీతికి ఆస్కారం కనిపిస్తున్నప్పుడు.. ఈ అవినీతిని మనమంతా ప్రజలుగా మొదట ప్రశ్నించాలి. అంటే ఇది దాదాపు 15 వేల కోట్ల లంచాల మేతకు వేసిన పథకం. మరి ఈ విషయాన్ని వదిలేసి మావిగన్ అనటం వల్ల ప్రయోజనం ఏమిటి? మరో మూడేళ్ళలో జరిగిపోయే నిర్మాణాలన్నీ ఏం చేద్దాం? రాజధానిని నిర్మించటం అంటే అవినీతికి బాగా ఆస్కారం ఉన్న బిల్డింగులు ఏ పార్టీ కట్టాలి... ఎంత కమిషన్లు కొట్టాలి అన్నది కాదు కదా?. కాబట్టి, అమరావతి పేరిట జరుగుతున్న అవినీతి యజ్ఞాన్ని ప్రజలందరి తరపున ప్రశ్నిస్తూ, ఎస్కలేష న్‌కు సంబంధించిన పూర్తి వివరాలతో అవినీతిని సవాలు చేస్తూ త్వరలో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాను' అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

# ఢిల్లీలో రూ.105 కోట్లతో సరికొత్త ఏపీ భవన్..!

**విజయవాడ :** దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టను చాటేలా సరికొత్త ఏపీ భవన్ నిర్మాణానికి రంగం సిద్ధమైంది. విభజన అనంతరం సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ భవన నిర్మాణ ప్రక్రియను కూటమి ప్రభుత్వం వేగవంతం చేసింది. అక్షరాలా రూ.105 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ నూతన భవనాన్ని నిర్మించనున్నారు. ఢిల్లీకి వచ్చే రాష్ట్ర పౌరులకు, ప్రజాప్రతినిధులకు మరియు అధికారులకు అత్యుత్తమ సేవలు అందించేలా, అన్ని రకాల అత్యాధునిక వసతులతో ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ఈ నూతన ఏపీ భవనాన్ని సుమారు 2.5 లక్షల చదరపు అడుగుల భారీ విస్తీర్ణంలో నిర్మించనున్నారు. ఇది కేవలం ఒక అతిథి గృహంగానే కాకుండా, ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంబంధించిన పూర్తి స్థాయి పరిపాలన మరియు ఆతిథ్య కేంద్రంగా సేవలందించనుంది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన దౌత్యపరమైన సమావేశాలు, పారిశ్రామికవేత్తలతో చర్చలు, మరియు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకునేలా ఇందులో కాన్ఫరెన్స్ హాళ్లు, వీఐపీ లాంజ్‌లు మరియు ప్రత్యేక కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రతిష్టాత్మక భవన నిర్మాణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన 'నేషనల్ బిల్డింగ్స్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్' కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పగించింది. ప్రభుత్వ నిర్మాణ రంగంలో అంతర్జాతీయ ప్రమాణాలతో భవనాలను నిర్మించడంలో ఎన్‌బీసీసీకి మంచి గుర్తింపు ఉంది. ఈ కేంద్ర సంస్థ ఆధ్వర్యంలో ఎలాంటి లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలోనే అత్యంత నాణ్యతతో కూడిన హంగులతో ఈ నూతన ఏపీ భవన్ నిర్మాణం పూర్తి కానుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన 12 ఏళ్ల తర్వాత, ఢిల్లీలోని ఏపీ భవన్ ఆస్తుల పంపిణీకి సంబంధించి తెలంగాణ ప్రభుత్వంతో సాగిన సుదీర్ఘ వివాదానికి కూటమి ప్రభుత్వం స్వస్తి పలికింది. ఇరు రాష్ట్రాల మధ్య కుదిరిన చారిత్రాత్మక ఒప్పందం ప్రకారం.. ఏపీ వాటాగా వచ్చిన భూమిలోనే ఈ సరికొత్త భవనాన్ని నిర్మిస్తున్నారు.

## ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదు

-మొదటిపేజీ తరువాయి

విస్తృతంగా జరుగుతున్నాయని ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఎన్నడూ లేని విధంగా కుప్పం నియోజకవర్గానికి ప్రాజెక్టులు వస్తున్నాయని రోడ్లు, కమ్యూనికేషన్ సహా అన్ని రంగాల్లోనూ కుప్పానికి కనెక్టివిటీని పెంచుతున్నామన్నారు. త్వరలోనే సరికొత్తగా ముస్తాబైన అభివృద్ధి చెందిన కుప్పాన్ని ప్రజలు చూడబోతున్నారని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే హంద్రీనీవా కాలువ ద్వారా కుప్పం వరకూ కృష్ణా నీరు తెచ్చామని త్వరలోనే గాలేరు - నగరి ప్రాజెక్టును కూడా పూర్తి చేసి తీరుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ సంకల్పమన్నారు.

### ప్రణాళికలు సిద్ధం

అభివృద్ధి వికేంద్రీకరణ విధానంలో అన్ని ప్రాంతాలూ ప్రగతి సాధించేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. క్వాంటం, సెమీ కండక్టర్ల విభాగాల్లో భారీగా పెట్టుబడులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని వచ్చే డిసెంబరు నాటికి అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నట్లు సీఎం తెలిపారు. పరిశ్రమలే కాకుండా, పర్యావరణ పరిరక్షణ కోసం పచ్చదనానికీ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని చంద్రబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధితో ముందుకు వెళ్తుంటే కొందరు అడుగడుగునా అడ్డుపడుతున్నారన్నారని సీఎం మండిపడ్డారు.

### సిగ్గులేకుండా నీతులు

గత పాలకులు కంపెనీలకు భూములు ఇచ్చి వివాదాల్లోకి నెట్టారని ఒక్క వ్యక్తి లబ్ధి కోసం విలువైన భూములు, ఖనిజ సంపద బ్లాక్ అయ్యిందన్నారు. ఓబుళాపురంతో పాటు ఆన్‌రాక్ సంస్థలు కూడా ఈ తరహాలోనే తీవ్ర ఇబ్బందుల్లో పడ్డాయని ఆయన తెలిపారు. కంపెనీలను తరిమేయటం, పరిశ్రమల్ని పారిపోయేలా చేయటమే వైఎస్సార్సీపీ నాయకులు పనిగా పెట్టుకున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం కష్టపడి తీసుకు వచ్చిన ప్రతీ ప్రాజెక్టునూ తామే తెచ్చామని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. అదే పనిగా అసత్యాలు ప్రచారం చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. గత పాలకులు ఏజెన్సీ ప్రాంతాన్ని గంజాయి సాగుకు కేంద్రంగా మార్చేశారన్నారు. తిరుమల ప్రసాదాన్ని కల్తీ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వ్యక్తులు ఇప్పుడు సిగ్గులేకుండా నీతులు చెబుతున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

## కియా లాంటి మరిన్ని సక్సెస్ స్టోరీల కోసం ఎదురు చూస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

అనుమతులు ఇచ్చి నిజమైన భాగస్వామిగా నిలిచింది. ఫలితంగా ఏర్పాటైన కియా ప్లాంట్, కేవలం కార్ల తయారీ కేంద్రంగానే కాకుండా, వేలాది మందికి ఉపాధి కల్పించే ఒక పూర్తిస్థాయి ఆటోమొబైల్ ఎకోసిస్టమ్‌గా అభివృద్ధి చెందింది. ఈ ప్రయాణాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని విజయాలు సాధించాలి” అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలోకి ప్రవేశించిందని లోకేశ్ వివరించారు. “ప్రస్తుతం ప్రపంచ పెట్టుబడిదారులు కోరుకుంటున్న వేగవంతమైన నిర్ణయాలు (స్పీడ్), పాలనా స్థిరత్వం (స్టెబిలిటీ), పెట్టుబడి తర్వాత నాణ్యమైన సేవలు (సర్వీస్) అనే 3ఎ మోడల్‌ను ఏపీ అనుసరిస్తోంది. ఈ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలతో రాష్ట్రం పెట్టుబడిదారులకు నమ్మకమైన గమ్యస్థానంగా మారింది” అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్లని లోకేశ్ అభివర్ణించారు. “మీరు వెళ్లే ప్రతిచోట ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గాథను చెప్పండి. మా రాష్ట్రంలోని అవకాశాలు, వేగవంతమైన అనుమతులు, పారదర్శక పాలన గురించి వివరించి పెట్టుబడులు పెట్టాలని కోరండి” అని ఆయన పిలుపునిచ్చారు. దక్షిణ కొరియా అభివృద్ధి ప్రయాణం స్ఫూర్తిదాయకమని, శ్రమ, ఆవిష్కరణలతోనే దేశాలు అభివృద్ధి చెందుతాయని కొరియా నిరూపించిందని కొనియాడారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు తెస్తున్నామని, తద్వారా విద్యార్థులు ప్రపంచస్థాయి ఉద్యోగాలకు సిద్ధమవుతారని లోకేశ్ తెలిపారు. “బలమైన రాష్ట్రాలే బలమైన భారత్‌ను నిర్మిస్తాయని మేము బలంగా నమ్ముతాం. ప్రాంతీయ ఆకాంక్షలు, జాతీయ అభివృద్ధి ప్రణాళికలు కలిస్తేనే విజయం సాధ్యం” అని ఆయన అన్నారు. ఏపీఎన్‌ఆర్టీ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అందరం కలిసికట్టుగా పనిచేసి ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు, నివాసానికి అత్యుత్తమ ప్రదేశంగా మార్చుదామని, తద్వారా బలమైన ఏపీ, బలమైన భారత్‌ను నిర్మిద్దామని లోకేశ్ పిలుపునిచ్చారు.

## చంద్రబాబు హయాంలో పోలీసు వ్యవస్థ ప్రమాదకరం

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వంలో పోలీసు యంత్రాంగం అత్యంత ప్రమాదకరమైన దిశగా పయనిస్తోందని వైసీపీ అధినేత జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన 'ఎక్స్' వేదికగా చంద్రబాబు పాలనపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తనను ప్రశ్నించిన వారిని, రాజకీయంగా వ్యతిరేకించే వారిని అణచివేసేందుకు చంద్రబాబు పోలీసు వ్యవస్థను ఒక సాధనంగా మార్చుకుంటున్నారని, ఇది రాష్ట్రాన్ని పెను ప్రమాదంలోకి నెడుతోందని ఆరోపించారు. “చంద్రబాబు గారూ... రాష్ట్రానికి కావాల్సింది 'రౌడీ పోలీసింగ్' కానీ, 'జంగిల్ రాజ్' కానీ కాదు. ప్రజలకు భద్రత కల్పించే పరిపాలన, బాధితులకు న్యాయం చేసే వ్యవస్థ, చట్టం ముందు అందరూ సమానమే అని విశ్వసించే సమాజం కావాలి. రాజకీయ ఆదేశాలతో కాకుండా రాజ్యాంగబద్ధంగా పనిచేసే పోలీసు వ్యవస్థ మనకు అవసరం” అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు. చంద్రబాబు తన దుర్మార్గపు పాలనతో రాష్ట్రవ్యాప్తంగా విష బీజాలు నాటారని, అవి క్రమంగా మొలకెత్తి విష వృక్షాలుగా మారుతున్నాయని జగన్ అభివర్ణించారు. పోలీసుల పనితీరును ప్రశ్నిస్తూ జగన్ పలు ఘటనలను ఉదహరించారు. “పిల్లలు కనపించకుండా పోతే దర్యాప్తులో వేగం ఉండదు. మహిళలపై నేరాలకు సంబంధించి ఫిర్యాదులు చేసినా చర్యలు శూన్యం. గిరిజన మహిళను వివస్త్రను చేసి కొట్టినా అరెస్టులు జరగవు. కానీ, సోషల్ మీడియాలో మిమ్మల్ని ప్రశ్నిస్తే మాత్రం కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం, చిత్రహింసలకు గురిచేయడం, నాన్-బెయిలబుల్ సెక్షన్లు ప్రయోగించడం వంటివి చేస్తారా?” అని జగన్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో నెల రోజుల క్రితం అదృశ్యమైన చిన్నారి జ్ఞానేశ్వరి కేసు, పెద్దాపురంలో మానసిక వికలాంగురాలిపై జరిగిన లైంగిక దాడి కేసు నమోదులో జాప్యం, నెల్లూరు జిల్లాలో మాజీ టీడీపీ కౌన్సిలర్ ఒక గిరిజన మహిళను వివస్త్రను చేసి దాడి చేసిన ఘటనను ఆయన ప్రస్తావించారు. సాయి కృష్ణ కస్టడీ మరణం, అతని మృతదేహం అదృశ్యం కావడం రాష్ట్రాన్ని కుదుపునకు గురిచేసిందని, అతని తల్లి అడిగే ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లేదని అన్నారు. క్రాంతి కుమార్ ఆత్మహత్య, అతను ఇచ్చిన మరణ వాంగ్మూలం, దాన్ని ప్రజలు సోషల్ మీడియాలో ప్రత్యక్షంగా చూడటం తీవ్రంగా కలచివేసిందన్నారు. గంగమ్మ, తిరుపతమ్మ కస్టడీ మరణాలు, పోలీసు వేధింపుల కారణంగా కళావతి ఆత్మహత్య చేసుకోవడం వంటి ఘటనలు రాష్ట్ర పోలీసు వ్యవస్థకు తీవ్ర అప్రతిష్టను తెచ్చిపెట్టాయని, అయినా మీ తీరు మారడం లేదని మండిపడ్డారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే చంద్రబాబు ఈ పంథాను ఎంచుకున్నారని జగన్ ఆరోపించారు. సాధారణ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయకుండా, ప్రతి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను ఆదేశించి సోషల్ మీడియా కార్యకర్తలపై నాన్-బెయిలబుల్ సెక్షన్లు పెట్టించి, వారి కేసులను వ్యవస్థీకృత నేరాలతో ముడిపెడుతున్నారని, ఇది అత్యంత ప్రమాదకరమైన ధోరణి అని హెచ్చరించారు. “ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వారిని భయపెట్టాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడమే అవుతుంది” అని జగన్ తెలిపారు. యూట్యూబర్, జర్నలిజంలో ఉస్మానియా యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్ట్ అయిన కేవీఆర్‌ను ఎలాంటి చట్టపరమైన ప్రక్రియలు పాటించకుండా భారీ పోలీసు బలగంతో హైదరాబాద్ నుంచి తీసుకువచ్చి, అతను చేయని నేరాలకు ఎఫ్ఐఆర్‌లో ఇరికించి జైల్లో పెట్టడం అత్యంత దారుణమని జగన్ ఖండించారు. మరో యూట్యూబర్ రావణ్ విషయంలో నాలుగు వేర్వేరు కోర్టులు బెయిల్ మంజూరు చేసినా, విపరీతమైన అహంకారంతో మీ అనుచరులు నేరుగా పోలీస్ స్టేషన్లపై దాడి చేశారని, పోలీసులు మౌన ప్రేక్షకులుగా మిగిలిపోయారని ఆరోపించారు. “చంద్రబాబు గారూ... గతంలో మీరు, పవన్ కల్యాణ్, లోకేశ్, మీ పార్టీ నాయకులు ఉపయోగించిన పదాలు, అడిగిన ప్రశ్నలనే ఇప్పుడు ఈ వ్యక్తులు అడుగుతున్నారు. ఆ లెక్కన మీ మీద కూడా అవే కేసులు పెట్టాలి కదా? విమర్శించే వారిని నేరస్థులుగా చిత్రీకరించడం, చంపాలనే ఉద్దేశంతో పోలీస్ స్టేషన్లపై మీ వాళ్లను పంపడం, పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం ప్రజాస్వామ్యానికి ప్రమాద సంకేతాలు.

## శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి నిత్య అన్నదానం కోసం విరాళం



**కౌతాళం జూలై 05 ప్రజా జ్యోతి** ఆదివారం రోజున శ్రీ స్వామివారి నిత్య అన్నదాన కార్యక్రమం కొరకు ఆదోని వాస్తవ్యులైన శ్రీమతి బి.మహేశ్వరి మరియు శివ రమణ 1,00,116/- రూపాయలు చెక్కు రూపేణా విరాళంగా చెల్లించి ఉన్నారు. వారికి దేవస్థానం వారు ప్రత్యేక దర్శనం కల్పించి శ్రీ స్వామి వారి శేష వస్త్రములు మరియు లడ్డు ప్రసాదములు మరియు బాండ్ రసీదును అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జే.శివపుత్ర స్వామి మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పుట్టిన రోజు సందర్బంగా స్కూల్ పిల్లలకు ప్రోర్ట్స్ కిట్లుస్నాక్స్ బాక్సులు అదించిన ఇందిరమ్మ




**బనగానపల్లె :జులై=5** ప్రజాజ్యోతి బనగానపల్లె పట్టణంలోని రవ్వలకొండ ప్రాంతంలో ఉన్న బీసీ గురుకుల రెసిడెన్షియల్ హాస్టల్‌లో రాష్ట్ర రోడ్లు ు భవనాల శాఖ మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని, విద్యార్థుల ప్రోత్సాహార్థం బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కిట్లు మరియు స్నాక్స్ బాక్సులను అందజేసిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి

## డోన్,లో శ్రీకృష్ణ గుడి నిర్మాణమును పరిశీలించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రఘువీరారెడ్డి,



**డోన్ (ప్రజా జ్యోతి) జూలై 5** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రఘువీరారెడ్డి ఊటుకొండ గ్రామమునా పెళ్లి వివాహమునకు హాజరై కొత్త దంపతులనుఆశీర్వదించి, అలాగే డోన్,డాక్టర్ సుంకన్న యశోదహాస్పిటల్,సందర్శించినారు డాక్టర్ సుంకన్న యశోద దంపతులు రఘువీరారెడ్డికి శాలువాలతో చిరు సన్మానం చేసినారు,హాస్పిటల్ కి వచ్చిన పేషెంట్లనుఆత్మీయంగా పలకరిస్తూ వాళ్లలో మమేకమై,అలాగే శ్రీకృష్ణ కమిటీ సభ్యులు కోరిక మేరకుగవర్నమెంట్ ఐటిఐ ముందరఉన్న శ్రీ రాధాకృష్ణ గుడి నిర్మాణముదగ్గరికి వెళ్లారు, అక్కడ ఉన్న శ్రీకృష్ణ కమిటీ సంఘంసభ్యులు యాదవసోదరులుఅందరూ ఆయనకు ఘనస్వాగతం పలికారు,గర్భగుడి బేస్ మటమునకుపూలమాలవేసి టెంకాయకొట్టి, త్వరలోనే శ్రీ రాధాకృష్ణ గుడి నిర్మాణం పూర్తికావాలని కోరుకుంటున్నానుఅని తెలిపారు, శ్రీకృష్ణ కమిటీకి సలహాలు సూచనలుతెలిపారు,వచ్చే కృష్ణాష్టమి పండుగ కొత్త గుడిలో జరుపుకోవాలని,శ్రీ రాధాకృష్ణునిఆశీస్సులు ప్రజలకు ,భక్తులకు అందరికీ ఉండాలని,మళ్లీ త్వరలో నేను వస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, విద్యార్థి నాయకులు, యాదవ సోదరులు పాల్గొన్నారు,

## శంకుపర్తి గ్రామ రైతుల భూ అక్రమాలపై అనంతగిరి మండల జనసేన పార్టీ విచారణకు డిమాండ్.



**ధర్నా అనంతగిరి మండలం. జూలై 5. ప్రజా జ్యోతి న్యూస్ .రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. గుమ్మకోట పంచాయతీ. సంకుపర్తి గ్రామ గిరిజన రైతుల భూముల అక్రమాలపై తక్షణం విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి ఒక ప్రకటనలో డిమాండ్ చేస్తూ రైతులు తరఫున ప్రజల మండల జనసేన పార్టీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తుందని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి పత్రికా ప్రకటన విడుదల చేశారు. భూ అక్రమాలపై అధికారికంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కు. అలాగే రాష్ట్ర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి ఉన్నామని తెలిపారు. అనంతగిరి మండల రెవెన్యూ అధికారి స్పందించి విచారణ చేపట్టాలని ఇప్పటికే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా శాఖాపరమైన చర్యలు తీసుకుని గిరిజన రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో మండల జనసేన పార్టీ తీవ్రమైన పోరాటం చేస్తుందని అధ్యక్షుడు సూచించారు. గిరిజన రైతులకు మోసగించే ప్రయత్నాలు జరిగిన భూ కబ్జాలు జరిగిన రైతులకు పార్టీ అండగా ఉంటుందని గిరిజన నేతర పంచాయతీలలో అనేక కుంభకోణాలు జరిగి ఉన్నాయని వాటన్నిటిని పార్టీ బహిర్గతం చేస్తుందని తెలిపారు.

## వివాహనికి అజరైన చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి



**బనగానపల్లె (అవుకు) ప్రజాజ్యోతి :జులై=5** అనంతపురం టౌన్ కు చెందిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ మారపరెడ్డి శ్రీనాథ్ రెడ్డిలి గారి ఆహ్వానం మేరకు ఈ రోజు (05-07-2026) అనంతపురం టౌన్ బళ్లారి రోడ్డులోని ఎంవైఆర్ కళ్యాణ మండపం నందు జరుగుతున్న ఆయన కుమార్తె సాహితీ రెడ్డి - పృథ్వీ కుమార్ రెడ్డిలి ల వివాహానికి హాజరై నూతన వధూ-వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం వివాహానికి విచ్చేసిన వివిధ రంగాల ప్రముఖులతో కాసేపు ముచ్చటించిన వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మరియు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులులి గౌ. శ్రీ చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కౌతాళం వైస్సార్సీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి



**కౌతాళం,జులై 05 ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన కౌతాళం గ్రామానికి చెందిన కీర్తిశేషులు కోడిగుడ్ల రామాంజిని కుమార్తె వివాహం కుటుంబ సభ్యుల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన దాంపత్య జీవితం ఆనందంగా నూరేళ్లు జీవించాలని ఆశీర్వచనం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచులు పాల్ దినకర్,అవతారం, సక్రి శ్రీరామ్,బెస్త నాగరాజు,సోషల్ మీడియా ఖాదర్ లింగ కార్యకర్తలు మరియు,తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యం.. నిర్మాణ సారథుల సమావేశంలో ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు

**ఎటపాక మండల సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లిన జనసేన నాయకుడు కొమ్ము వెంకటేష్**



**ఎటపాక, జూలై 05 (ప్రజాజ్యోతి):**పోలవరం జిల్లా ఎటపాక మండలానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు కొమ్ము వెంకటేష్ శనివారం రంపచోడవరంలో నిర్వహించిన జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు మాట్లాడుతూ, పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా మండల, గ్రామ కమిటీల ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే నిబద్ధత కలిగిన యువత, మహిళలు, కార్యకర్తలు బాధ్యతలు స్వీకరించి సంస్థాగత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కొమ్ము వెంకటేష్ కమిటీ బాధ్యతల కోసం దరఖాస్తు సమర్పించారు. అలాగే ఎటపాక మండలంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కొమ్ము వెంకటేష్ మాట్లాడుతూ, ఎటపాక మండలంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ పార్టీ విస్తరణకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని తెలిపారు. సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, గ్రామ స్థాయిలో విస్తరణ, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

## శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామికి అన్నదానం మరియు ఆలయ అభివృద్ధికి విరాళం ఇచ్చిన దాతలు



**కౌతాళం జూలై 05 ప్రజా జ్యోతి** ఆదివారం రోజున శ్రీ స్వామివారి దేవాలయ అభివృద్ధి కొరకు కర్నూలు వాస్తవ్యులైన శ్రీమతి కమ్మరి రాధిక రాణి మరియు కమ్మరి వీరాచారి 1,01,116/-రూపాయలు విరాళంగా చెల్లించి ఉన్నారు. అలాగే శ్రీ స్వామివారి నిత్య అన్నదానం కార్యక్రమం కొరకు కర్నూలు వాస్తవ్యులైన విజయ్ కుమార్ మరియు విద్యాసాగర్ కార్తికేయ 1,01,116/- రూపాయలు విరాళంగా చెల్లించి ఉన్నారు.మొత్తం వారి కుటుంబ సభ్యులు 2,02,232/-రూపాయలు విరాళముగా చెల్లించి ఉన్నారు.వారికి దేవస్థానం వారు శ్రీ స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి శ్రీ స్వామి వారి శేష వస్త్రములు లడ్డు ప్రసాదములు మరియు బాండు రసీదును అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జె.శివపుత్ర స్వామి మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ఘనంగా మంత్రి బీసీ జనార్ధనారెడ్డి పుట్టిన రోజు వేడుకలు




**బనగానపల్లె :జూలై=5 ప్రజాజ్యోతి** గౌరవ శ్రీ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా కోయిలకుంట్ల పట్టణంలోని గవర్నమెంట్ హాస్పటల్ నందు కేక్ కట్ చేసి హాస్పిటల్ లో ఉన్న పేషెంట్లకు బ్రెడ్డు మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గువ్వల సుబ్బారెడ్డి, కరిమద్దుల మురళి కృష్ణ, పెనుగొండ రాజశేఖర్, వెంకట సుబ్బా రెడ్డి(గుండయ్య), సింగారెడ్డి. రామమోహన్ రెడ్డి, కొమ్ము రాజు, పూజారి బాలరాజు, వాసగిరి అమర్నాథ్,కరిమద్దుల నాగేంద్ర బాబు మరియు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు బీసీ అభిమానులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె :జులై=5 ప్రజాజ్యోతి** అనంతపురం పట్టణం యం వై ఆర్ కళ్యాణ మండపం నందు అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తిమ్మంపల్లె గ్రామానికి చెందిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మారపురెడ్డి శ్రీనాథ్ రెడ్డి గారి కుమార్తె వివాహానికి హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ

## అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకన్న మచిలీపట్టణం జనసేన పార్టీ పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి (ఎంపి).



**నంద్యాల అహోబిలం ప్రజాజ్యోతి:జులై=5** అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న నంద్యాల పార్లమెంట్ జనసేన పార్టీ పరిశీలకులు, మచిలీపట్టణం జనసేన పార్టీ పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి గారు. ఆలయ అధికారులు, పూజారులు వల్లభనేని బాలశౌరి గారికి మేళాలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజారులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి అహోబిల దేవస్థానం విశిష్టత గురించి వివరించారు, ఆనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడం నా అదృష్టమని, అలాగే పవన్ కళ్యాణ్ గారికి ఆయురారోగ్యాలతో ఉండేలాగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు కలగాలని, అలాగే కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు కూడా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, నంద్యాల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు రాజమడుగు చందు, సుందర్, వెంకటసుబ్బయ్య, దేవా ఆంజనేయులు, మైలారు శ్రీరాములు, మెగా చైతన్య, రామస్వామి, కేశవ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన బూత్ కన్వీనర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి



**నందవరం జులై 05 (ప్రజా జ్యోతి ):** నాగలదిన్నె గ్రామానికి చెందిన టీడీపీ బూత్ కన్వీనర్ మంగలి ఉరుకుందు బాణాసంచా పేల్చే సమయంలో ప్రమాదవశాత్తు చేతికి గాయపడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఆయనను స్వయంగా పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మంగలి ఉరుకుందు గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన వైద్య సహాయం మరియు అన్ని విధాలా పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కురవ మల్లయ్య,టీడీపీ మండల అధ్యక్షులు కాసీం వలి ,రైస్ మిల్ నారాయణ రెడ్డి, డాక్టర్ ఈరన్న, జబ్బార్, మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిరివెళ్లలో ఘనంగా సహకార్ సే సమృద్ధి వారోత్సవాలు

## ముఖ్యఅతిథిగా హాజరైన డివిజినల్ సహకార సంఘం అధికారిని రుక్సానా బేగం

**నంద్యాల శిరివెళ్ల ప్రజాజ్యోతి :జులై=5** మండల కేంద్రంలోని శిరివెళ్ల విరారెడ్డిపల్లె పిఏసిస్ సహకార సంఘ సొసైటీలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సహకార్ సే సమృద్ధి ప్రత్యేక వారోత్సవాలలో భాగంగా సొసైటీ సీఈవో మీర్జా మహబూబ్ బేగ్ అధ్యక్షతన సహకార సంఘ వారోత్సవాలను సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా డివిజనల్ సహకార సంఘ అధికారిని రుక్సానా బేగం ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజనల్ అధికారిని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకార మంత్రిత్వ శాఖను




ఏర్పాటు చేసి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక వారోత్సవాలను నిర్వహించాలని ఆదేశించడంతో జూలై 1 నుండి 6 వరకు దేశవ్యాప్తంగా ప్రత్యేక సహకార సంఘం వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అమే పేర్కొన్నారు. సహకార సంఘాలు అంటే రుణాలు ఇచ్చే సంస్థలే కాదు అందరి కోసం ఒకరు ఒకరి కోసం అందరూ అన్న భావనతో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని అన్నారు. సహకారంతో సమృద్ధి యోజనలో భాగంగా గ్రామీణ స్థాయి ప్రజలకు డిజిటల్ సేవలను సైతం త్వరలో అందించబోతున్నట్లు డివిజనల్ సహకార అధికారిని తెలియజేశారు. శిరివెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జిల్లా స్థాయిలోనే ఆదర్శంగా నిలిచినదని పేర్కొంటూ సహకార సంఘ సీఈవో మీర్జా మహబూబ్ బేగ్ మరియు ఇతర సిబ్బందిని సహకార సంఘం జిల్లా మరియు డివిజన్ అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు రషీద్,రాములు సబ్ డివిజనల్ ఆఫీసర్ నాగరాజు సూపర్వైజర్ సుబ్బరాయుడు సహకార సంఘ సీఈఓ లు మహబూబ్ బేగ్ దస్తగిరి నాగ ప్రసాద్ కుళాయి అక్తర్ అన్వర్ భాస్కర్ మరియు హుస్సేన్ భాష నాగులయ్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు తుగ్లక్ మాటలు మానుకోవాలి




**నంద్యాల :జులై=5 ప్రజాజ్యోతి** అమరావతిపై అపరిచితుడిలా తుగ్లక్ వాదనలు చేయడం మానాలి. ఒక రోజు "మావిగన్" అంటూ, మరో రోజు మరోలా మాట్లాడటం ద్వారా ప్రజలను గందరగోళానికి గురిచేయడం సరైంది కాదు. కనీసం ఒక స్పష్టమైన వైఖరితో ప్రజల ముందుకు రావాలి. రాయలసీమ అభి వృద్ధిపై మాట్లాడాలంటే ప్రస్తుతం అమలవు తున్న ప్రాజెక్టులు, వస్తున్న పెట్టుబడులు, యువతకు కలుగుతున్న ఉపాధి అవకాశాల గురించి వాస్తవాలతో మాట్లాడండి. జగన్ అధికారంలో ఉన్నప్పుడు రాయలసీమకు ఎన్ని ప్రధాన పరిశ్రమలు తీసుకొచ్చారు, ఎంత పెట్టుబడి ఆకర్షించారు, ఎన్ని ఉద్యోగాలు కల్పించారు అనే విషయాలపై ప్రజలకు సమాధానం చెప్పండి. విమర్శలు, తుగ్లక్ వ్యాఖ్యలు కాదు.. వాస్తవాలు, ఆధారాలతో మాట్లాడితే ప్రజలే నిజానిజాలు నిర్ణయిస్తారు.

## అమ్మవారిని దర్శించుకున్న గీత--తమ్మినేని విద్యాసాగర్ దంపతులు



**ఆమదాలవలస:: ప్రజాజ్యోతి** ఆమదాలవలస మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గీత, ఆమె భర్త తమ్మినేని విద్యాసాగర్ దంపతులు ఆదివారం విజయవాడలో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులతో కలిసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

## పెద శంకర్లపూడిలో శ్రీ ఏగులమ్మ అమ్మవారి ఆలయ భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**కాకినాడ జిల్లా జూలై 5 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి గ్రామంలో గ్రామ దేవత శ్రీ ఏగులమ్మ అమ్మవారి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరై శంకుస్థాపన నిర్వహించారు.వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యే భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ఆలయ నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వరుపుల రామకృష్ణ,దళే హరిబాబు, దళే జ్యోతి,జువ్విన తిరుపతిరావు,రాసంశెట్టి రాజా,దళే సత్యానందం,కందా వీరాస్వామి,దళే పెద్దకాపు,దళే నవీన్,సూర్నీడి నాగేశ్వరరావు, యండమూరి రామకృష్ణ,నాగళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాక ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు

**పోలవరం నిర్వాసితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ**

**అధ్వానపు రహదారులు, పెండింగ్ అభివృద్ధి పనులకు నిధుల కోసం ప్రత్యేక ప్రయత్నం**

**మండల సమస్యలపై ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేసిన జనసేన మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్**



**ఎటపాక, జూలై 05 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు హామీ ఇచ్చారు. పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రంలోని ఆర్కా రెసిడెన్సీలో శనివారం నిర్వహించిన జనసేన పార్టీ నవనిర్మాణ సారథుల కమిటీ సమావేశానికి హాజరైన సందర్భంగా ఎటపాక మండల జనసేన అధ్యక్షుడు మారాసు గంగాధర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మండల ప్రజా సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించి, పూర్తి స్థాయిలో పరిహారం అందించి న్యాయం చేయాలని కోరారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తీవ్రంగా దెబ్బతిన్న టీపీ వీడు--గొల్లగూడెం ప్రధాన రహదారిని అత్యవసర ప్రాతిపదికన పునర్నిర్మించాలని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. వినతిపత్రంపై స్పందించిన ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ఎటపాక మండల ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. పోలవరం నిర్వాసితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో చర్చిస్తానని, అధ్వానంగా ఉన్న రహదారుల పునర్నిర్మాణం, పెండింగ్ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరయ్యేలా తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల నవనిర్మాణ సారథులు, జనసేన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్' ప్రక్రియను సకాలంలో పారదర్శకంగా నిర్వహించండీ

తహసిల్దార్



**నంద్యాల శిరివెళ్ల ప్రజాజ్యోతి :జులై=5** మండల పరిధిలోని గోవిందపల్లె శిరివెళ్ల వనికందిన్నె జీనపల్లి గుంపురమాను దీన్నే బోయలకుంట్ల తదితర గ్రామాలలో జరుగుతున్నటువంటి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియను తహసిల్దార్ ఐ విజయశ్రీ మరియు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సి రాఘవేంద్ర కుమార్ ఆదివారం వేరువేరు గ్రామాలలో పర్యవేక్షించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో అర్హత కలిగి ఉన్న పౌరుల ఓటు జాబితా నుంచి తప్పిపోకుండా చూడాల్సిన బాధ్యత బీఎల్వోలపై ఉందని తాసీల్దార్ పలు సూచనలు సలహాలతో పాటు అవగాహన కల్పించారు. బీఎల్ఓలు, బీఎల్ఎలకు తాసీల్దార్ ఐ విజయశ్రీ ఒక వైపు ప్రత్యేక అవగాహన కల్పిస్తూ మరోవైపు ఫారం ఏ విధంగా నింపాలి ఓటర్ల నుండి ఎటువంటి వివరాలు సేకరించాల్సి ఉందని సూచించారు. బీఎల్ఓ, బీఎల్ఎలు సర్ ప్రక్రియలో భాగంగా ఓటరు ఇంటికి వెళ్లిన సమయంలో వారికి ఎన్యుమరేషన్ ఫారాలు అందించి వాటిని అవసరమైతే పూర్తి చేయాలని, దానిపై ప్రత్యేకంగా వారికి అవగాహన కల్పించి దగ్గరుండి తప్పులు లేకుండా ఫారం -నింపేలా చూడాలన్నారు. సర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించినప్పుడే అర్హత కలిగిన పౌరుల ఓట్లు జాబితా నుంచి పోకుండా ఉంటయాన్నారు. బీఎల్ఓ, బీఎల్ఎలు ఈ సర్వేను పకడ్బంధీగా నిర్వహించి జిల్లా అధికారులు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. కుటుంబంలో ఓటర్ల వివరాలు ఒకే చోట నమోదు చేసే ఫ్యామిలీ మ్యాపింగ్ అత్యంత కీలకమని, 2002 ఓటర్ల జాబితాను ప్రామాణికంగా పరిగణిస్తారని, ఆదార్‌లో ఉన్న వివరాలకు అనుగుణంగానే ఫారం నింపాలని, అవసరమైన డిక్లరేషన్‌పై సంతకం చేయించాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని తహసిల్దార్ పేర్కొన్నారు.

## నీతి ఆయోగ్ కేంద్ర అధికారి పర్యటన...!



**హోళగుంద, జూలై 5, ప్రజా జ్యోతి న్యూస్** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీతి ఆయోగ్ ఆకాంక్షాత్మక బ్లాకుల (ఆస్పిరేషనల్ బ్లాక్) కార్యక్రమంలో భాగంగా, కేంద్ర ప్రభారీ అధికారి బంగారరాజు, భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ తాతావర్తి సోమవారం నాడు హోళగుంద మండలంలో పర్యటించనున్నట్లు ఎంపీడీవో సయ్యదుమర్ తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలనతో పాటు, మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిపై ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ ప్రభుత్వ సంస్థలు, అభివృద్ధి పనులను కేంద్ర అధికారి స్వయంగా పరిశీలిస్తారన్నారు.విద్య, వైద్యం, వ్యవసాయం, తాగునీరు, గృహనిర్మాణం వంటి కీలక రంగాలలో సాధించిన ప్రగతిని సమీక్షిస్తారన్నారు. మండలంలో ఉన్న సవాళ్లను అధిగమించి, మరింత నిధులు మరియు అభివృద్ధి సాధించడానికి ఈ పర్యటన ఎంతగానో దోహదపడుతుందన్నారు.ఈ పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆదేశాలు జారీ చేశారు.పంచాయతీ రాజ్, విద్య, వ్యవసాయం, ఐసిడిఎస్ వైద్య ఆరోగ్య శాఖ, వెలుగు, గ్రామీణ తాగునీటి సరఫరా, హౌసింగ్, పశువైద్య శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా ఈ సమీక్షా సమావేశానికి హాజరుకావాలన్నారు. ఆయా శాఖల ప్రగతి నివేదికలు, జియో-ట్యాగ్డ్ ఫోటోలు మరియు లబ్ధిదారుల వివరాలతో సిద్ధంగా ఉండాలని, కేంద్ర అధికారికి పూర్తి స్థాయిలో సహకరించాలని స్పష్టం చేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తె లగ్నపత్రిక సుముహూర్త వేడుక



గుంతకల్లు జూలై 5 (ప్రజా జ్యోతి): ఆదివారం గుంతక ల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చిన్న కుమార్తె మరియు ఆర్టీసీ రీజినల్ చైర్మన్ మరియు అనంతపురం జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు కుమారుడు వివాహ సుము హూర్త లగ్నపత్రిక వ్రాయించు కార్యక్రమం గుంతకల్లు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు గుమ్మనూరు మరియు పూల నాగరాజు కుటుంబ సభ్యుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు కాబోయే నూతన వధూవరు లను ఆశీర్వదించి లగ్నపత్రిక రాయడం జరిగింది. ఈ సందర్భంగా ఇరువురి కుటుంబాలు మిఠాయిలు తినిపించుకుని ఘనంగా లగ్న పత్రిక సుముహూర్త కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు మరియు ఎమ్మెల్యే తనయుడు యువనేత గుత్తి మరియు పామిడి టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మరియు కార్మిక శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ మరియు గుమ్మనూరు నారాయణ, గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై కాబోయే వధూవరుల కు శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె:జూలై=5 ప్రజాజ్యోతి** బనగానపల్లె మండలం తమ్మడపల్లె గ్రామానికి చెందిన శ్రీమతి గుండ్ర లక్ష్మీదేవి మరియు గోపాల్ దంపతుల ఆహ్వానం మేరకు బనగానపల్లె పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయం మంది జరుగు తున్న వారి కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి

## పలు వివాహాలకు ఆజరైన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె :జులై=5 ప్రజాజ్యోతి** అనంతపురం పట్టణం కృష్ణ కళామందిరము కళ్యాణమండపంలో అవుకు మండ లం పెద్ద కొట్టాల గ్రామ వైఎస్సార్సీపీ నాయకుడు కశిరెడ్డి వెంకటరమణా రెడ్డి గారి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి

## ఎస్ ఐ ఆర్ ఎన్యూమరేషన్ ఫారమ్‌లను వెంటనే సమర్పించాలి తహసిల్దార్ లక్ష్మీరాజు, డీటి నిజాముద్దీన్



**హోళగుంద, జూలై 5, ప్రజా జ్యోతి న్యూస్ –** మండలంలోని ఓటర్లకు బి ఎల్ ఓ లు అందజేసిన ఎన్యూమరేషన్ ఫారమ్‌లను పూర్తి చేసి, వాటితో పాటు ఆధార్ కార్డు మరియు కలర్ పాస్‌పోర్ట్ సైజు ఫోటోను జతపరిచి, ఈ నెల 14, లోపు తప్పనిసరిగా అందజేయాలని తహసిల్దార్ లక్ష్మీరాజు, డి టి నిజాముద్దీన్ ప్రజలకు సూచించారు.మీ ఓటు హక్కును కాపాడుకోవడానికి నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.నిర్ణీత గడువులోగా ఎన్యుమరేషన్ ఫారంలను ఓటర్లు తమ బిఎల్ఓ లకు అందించకపోతే ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కావున గడువుకు ముందుగానే ఎన్యూమరేషన్ ఫారంలను బిఎల్ఓ లకు అందజేయాలని సూచించారు.

# సంజీవ నగర్ కోదండ రామాలయంలో నూతన షెడ్డు నిర్మాణానికి 5,50,000వేల రూపాల ఆర్థిక సహకారం అందించారు గోళ్ళ రాజేష్



**నంద్యాల:జులై=5 ప్రజాజ్యోతి** పూర్ణకుంభంతో గోళ్ళ రాజేష్ కు ఘణ స్వాగతం పలికిన శ్రీ భగవత్ సేవా సమాజ్ పాలక కమిటీ సభ్యులు.. కలియుగ వరదుడు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలోని ప్రాంగణంలో గోళ్ళ రాజేష్ కు ఘణ సత్కారం.. గోళ్ళ రాజేష్ కు పవిత్ర మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించిన అర్చకులు.. స్వామి వారి తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి చిత్రం పటము,శేష వస్త్రాలను గోళ్ళ రాజేష్ కు అందించారు అర్చక స్వాములు.. పట్టణంలోని స్థానిక సంజీవ్ నగర్ లో వెలసిన శ్రీ కోదండ రామాలయం దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం, వాతావరణ మార్పులతో ఇబ్బంది కలగకుండా ఉండాలని మన ఓపెన్ గ్రౌండ్ కు నూతన శాశ్వత షెడ్డు నిర్మాణానికి తన వంతు సహాయంగా 5,50,000వేల రూపాయల ఆర్థిక సహకారాలు అందించారు నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త సామాజిక సేవకులు గోళ్ళ రాజేష్ ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అతిథిగా విచ్చేసిన గోళ్ళ రాజేష్ కు దేవస్థాన శ్రీ భగవత్ సేవా సమాజ్ పాలకమండలి కమిటీ సభ్యులు గోళ్ళ రాజేష్ కు పూర్ణకుంభం తో ఘణస్వాగతం పలికారు.వేద మంత్రోచ్ఛారణలతో శుభకరంగా అర్చక స్వాములు మేళాలతో దేవస్థాన ఆలయం లోనికి స్వాగతించారు. "భూమి పూజకు" విచ్చేసిన భూరి విరాళ దాత, ఆపద్బాంవుడిగా ప్రజలకు మేలు చేసే పలు కార్యక్రమాల రూపశిల్పి నంద్యాల వాసి ప్రముఖ పారిశ్రామికవేత్త గోళ్ళ రాజేష్ కి శ్రీ భగవత్ సేవా సమాజ్ పాలకవర్గ సభ్యుల హృదయపూర్వక ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ముందుగా గణపతి ప్రార్థన నిర్వహించి షెడ్డు నిర్మానం చేపట్టనున్న సందర్భంగా భూమి పూజ పంచలోహ, నవరత్న సమర్పణలతో అర్చకులు మంత్రోచ్ఛారణలతో శుభకరంగా నిర్వహించారు.అదేవిధంగా దేవస్థానం నందు ప్రతి శనివారం జరిగే శ్రీ వినాయక, శ్రీ సుదర్శన, శ్రీ ధన్వంతరి హోమంలో గోళ్ళ రాజేష్ ప్రత్యేకంగా పాల్గొన్నారు.అనంతరం కలియుగ వరదుడైన ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి విశేష అర్చనలతో పాటు మహా మంగళ నీరాజనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అశేష భక్త జనసదోహం మధ్యలో గోళ్ళ రాజేష్ ని దేవస్థాన పాలకవర్గ సభ్యులు ప్రత్యేక పూల మాల, స్వామి వారి శేష వస్త్రంతో పాటు కిరీట దారణను నిర్వహించి ఆ దేవదేవుని ఆశీస్సులు గోళ్ళ రాజేష్ కి ఎల్లవేళలా ఉండాలని పాలకవర్గం వారు ఆకాంక్షిస్తూ ఘనమైన సత్కారాన్ని ఏర్పాటు చేసి గోళ్ళ రాజేష్ పై ఉన్న వారి ప్రేమాభిమానాలను తెలిపారు.

# హాస్టల్ నుండి అదృశ్యమైన విద్యార్థిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు

**హోళగుంద, జూలై 5, ప్రజా జ్యోతి న్యూస్ –** హోళగుంద మండలంలో అదృశ్యమైన ఓ 13 ఏళ్ల విద్యార్థిని పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి, రాత్రంతా గాలించి సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. దీంతో ఆ కుటుంబంలో మరియు స్థానికుల్లో ఆనందాశ్చర్యాలు వ్యక్తమవుతున్నాయి.

**అసలేం జరిగిందంటే..?**

హోలగుంద గ్రామానికి చెందిన హరివానం నాగరాజు కుమారుడైన గోవర్ధన్ (13) ఇంగలదహాల్ గ్రామంలోని బీసీ హాస్టల్‌లో ఉంటూ 8వ తరగతి చదువుతున్నాడు. కాగా, శనివారం సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన తర్వాత, గోవర్ధన్ తన స్నేహితులతో బయటికి వెళ్లి వస్తానని హాస్టల్ సిబ్బందికి చెప్పి బయటకు వెళ్లాడు. అయితే, రాత్రి కావస్తున్నా బాలుడు తిరిగి హాస్టల్‌కు చేరుకోకపోవడంతో ఆందోళన చెందిన హాస్టల్ వార్డెన్, వాచ్‌మెన్ వెంటనే హొలగుంద పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

**రంగంలోకి దిగిన పోలీసులు**

హాస్టల్ సిబ్బంది ఫిర్యాదుపై హోళగుంద ఎస్ఐ దిలీప్ కుమార్ తక్షణమే స్పందించారు. ఆయన ఉత్తర్వుల మేరకు రంగంలోకి దిగిన పోలీస్ సిబ్బంది రాత్రంతా పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.బాలుడి ఆచూకీ కోసం సోషల్ మీడియాలో కూడా విస్తృతంగా ప్రకటనలు జారీ చేసి, సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు.



**కే.బెలగల్ క్యాంపు వద్ద గుర్తింపు -- తల్లిదండ్రులకు అప్పగింత**

పోలీసుల శ్రమ, సోషల్ మీడియా అలెర్ట్ వృథా పోలేదు. బాలుడు కే.బెలగల్ క్యాంపు దగ్గర ఉన్నాడనే నమ్మదగిన సమాచారం పోలీసులకు అందింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా అక్కడికి చేరుకుని గోవర్ధన్‌ను సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాలుడిని హోళగుంద పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి, అతని తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించారు.బాలుడు అదృశ్యమైన కొన్ని గంటల్లోనే రాత్రనక, పగలనక శ్రమించి తమ బిడ్డను క్షేమంగా అప్పగించిన హోళగుంద ఎస్ఐ దిలీప్ కుమార్, పోలీస్ సిబ్బందికి బాలుడి తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటర్ లిస్టు సమగ్ర సమాచార కేంద్రాన్ని సందర్శించిన టిపిఆర్ఓ జి.మోహన్

**గుంతకల్లు జులై 5 (ప్రజా జ్యోతి):** కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ ప్రక్రియ ఓటర్ల జాబితా ప్రక్షాళనలో కీలక దశ అని టిపిఆర్ఓ గుడిసె మోహన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓటర్ లిస్ట్ సమగ్ర సమాచార కేంద్రాన్ని టి పి ఆర్ ఓ, జి. మోహన్ సందర్శించి ఓటర్సుల ను ఉద్దేశించి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్నటు వంటి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనే ఎస్ ఆర్ ఐ ఈ కార్యక్రమానికి విధి విధానాలు రూపొందించి, దేశవ్యాప్తంగా అమలు చేయిస్తుంది. రాష్ట్ర స్థాయిలో చీఫ్ ఎలక్ట్రాన్ ఆఫీసర్ ఆంధ్ర ప్రదేశ్ (ముఖ్య ఎన్నికల అధికారి) పర్యవేక్షణ లో కార్యక్రమం అమలవుతుం ది. జిల్లా స్థాయిలో డిస్టిక్ ఎలక్షన్ ఆఫీసర్ (సాధారణం గా జిల్లా కలెక్టర్) అమలు బాధ్యతలు నిర్వహిస్తారు. నియోజకవర్గ స్థాయిలో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఈ ఆర్ ఓ ఓటరు జాబితా సవరణలను నిర్వహి స్తారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ ఆఫీసర్ ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తా రు. సంక్షిప్తంగా: ఓటర్ సమగ్ర సర్వేక్షణ కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం (ఈ సి ఐ) నిర్వహిస్తుంది. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో ఎన్నికల అధికారులు మరియు బిఎల్ఓ లు దీనిని అమలు చేస్తారు.. ఓటర్ సమగ్ర సర్వేక్షణ ఎస్ ఐ ఆర్ అంటే ఇది ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమం. దీని ముఖ్య ఉద్దేశ్యం ఓటరు జాబితాను ఖచ్చితంగా, తాజాగానూ ఉంచడం.18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన కొత్త ఓటర్లను నమోదు చేయడానికి. మరణించిన వారి పేర్లను తొలగించడానికి.ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉంటే వాటిని సరిచేయడానికి.పేరు, చిరునామా, వయస్సు వంటి వివరాల్లోని తప్పులను సవరించడానికి.ఎన్నికల సమయంలో స్వచ్ఛమైన, విశ్వసనీయ ఓటరు జాబితా ఉండేలా చూసేందుకు. ఆర్టికల్ 324 భారత రాజ్యాం గం ప్రకారం ఎన్నికల నిర్వహణ బాధ్యత ఎన్నికల సంఘానికి ఉంది. రిప్రెసెంటేషన్ ఆఫ్ ద పీపుల్ యాక్ట్ 1950 ప్రకారం ఓటరు జాబితాల తయారీ, సవరణ, నిర్వహణ జరుగుతుంది. అలాగే రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్ట్రో రూల్స్ 1960 ప్రకారం నమోదు మరియు సవరణ ప్రక్రియ అమలవుతుంది.ప్రజల హక్కులు ఓటరు జాబితాలో పేరు నమోదు చేయించుకునే హక్కుతప్పులు ఉంటే సవరించుకునే హక్కు. అన్యాయంగా పేరు తొలగిస్తే అభ్యంతరం చెప్పే హక్కు. అర్హత ఉంటే ఓటు వేసే హక్కు. ప్రజల బాధ్యత లు సరైన సమాచారం మాత్రమే ఇవ్వాలి. ఒకే చోట ఓటరుగా నమోదు ఉండాలి. చిరునామా మారితే తెలియజేయాలి. ఓటరు జాబితాను పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలి. ఈ అంశాల ఆధారంగా మీరు గ్రామాల్లో లేదా హెల్ప్ డెస్క్‌లో ప్రజలకు గ్రామాల్లో ప్రజలకు సుల భంగా అర్థమయ్యేలా చెప్పేందుకు ఈ 5 ముఖ్య అంశాలు ఉపయోగపడతాయి. మొదటిది ఓటు హక్కు విలువ "ఓటు మన రాజ్యాంగం కల్పించిన విలువైన ప్రజాస్వామ్య హక్కు. మంచి పాలకులను ఎన్నుకునే శక్తి ప్రతి పౌరుడి ఓటులోనే ఉంది. కాబట్టి ప్రతి అర్హుడూ ఓటరుగా నమోదు కావాలి. రెండవది. ఓటర్ సమగ్ర సర్వేక్షణ (సర్) ఉద్దేశ్యం"ఈ కార్యక్రమం ఉద్దేశ్యం ఓటరు జాబితాను ఖచ్చితంగా తయారు చేయ డం. కొత్త ఓటర్లను చేర్చడం, మరణించిన వారి పేర్లను తొలగించడం, చిరునామా లేదా ఇతర వివరాల్లో ఉన్న తప్పు లను సరిచేయడం." మూడవది. ప్రజలు చేయాల్సి న పని" బూత్ లెవెల్ ఆఫీసర్స్ వచ్చినప్పుడు సరైన వివరా లు, అవస రమైన పత్రాలు అందించండి. మీ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్ప కుండా పరిశీలించండి." నాల్గవదిఇది రాజకీయ కార్యక్రమం కాదు"ఓటర్ సమగ్ర సర్వేక్షణ ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదు. ఇది భారతదేశ



ఎన్నికల కమిషన్ నిర్వహించే చట్టబద్ధమైన ఎన్నికల ప్రక్రియ. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటమే దీని లక్ష్యం." ఐదవది. "మీ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో ఒకసారి తప్పకుండా చూసు కోండి. లేకపోతే వెంటనే నమోదు చేయించుకోండి. సరైన ఓటరు జాబితా బలమైన ప్రజాస్వామ్యానికి పునాది. మీ ఓటు మీ హక్కు, మీ బాధ్యత. అనే అంశాలను ప్రజలు తెలుసు కోవలసిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ ఐదవ వార్డ్ బిఎల్ ఓ లు టి. శ్రీనివాసులు, కాశి చంద్రశేఖర్, జి నరేంద్ర, సంధ్యా సమైక్య ఆర్పి జింకల సరస్వతి ఓటర్స్ పాల్గొనడం జరిగింది.

## ఇచ్ఛాపురం విద్యార్థిని జన్నిల వెన్నెలకు ఎంసెట్‌లో అద్భుత విజయం

**ఏపీ ఈఏపీసెట్ (అగ్రికల్చర్ ఫార్మసీ)లో 644వ ర్యాంకు సాధించిన వెన్నెల**



**ఇచ్ఛాపురం:: ప్రజాజ్యోతి** శ్రమకు, పట్టుదలకు ప్రతిఫలంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన విద్యార్థిని జన్నిల వెన్నెల ఆంధ్రప్రదేశ్ ఈఏపీసెట్--2026 లో రాష్ట్ర స్థాయిలో 644వ ర్యాంకు సాధించి తన కుటుంబానికి, గురువులకు, స్వగ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన జన్నిల రవికుమార్ అనిత దంపతుల కుమార్తె అయిన వెన్నెల, పశ్చిమ గోదావరి జిల్లా వెలివెన్నులోని ప్రముఖ విద్యాసంస్థ సాసి ఎడ్యుకేషన్లో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించింది. చిన్ననాటి నుంచే చదువుపై ప్రత్యేక ఆసక్తి కనబరిచిన వెన్నెల, క్రమ శిక్షణతో కూడిన ప్రణాళికాబద్ధమైన చదువుతో ఈ ఘన విజయాన్ని అందుకుంది. ఏపీ ఈఏపీసెట్ ఫలితాల్లో అగ్రికల్చర్ & ఫార్మసీ విభాగంలో 644వ ర్యాంకు సాధించడం ద్వారా తన ప్రతిభను మరోసారి నిరూపించింది. ఈ ఫలితంతో అగ్రికల్చర్, ఫార్మసీ వంటి ప్రతిష్ఠాత్మక కోర్సుల్లో ప్రవేశానికి మంచి అవకాశాలు లభించనున్నాయి.వెన్నెల విజయం వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల మార్గదర్శకత్వం, స్వీయ కృషి ప్రధాన కారణాలని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రతి రోజూ సమయపాలనతో చదవడం, పాఠ్యాంశాలను లోతుగా అర్థం చేసుకోవడం, మాక్ టెస్టులు, పునశ్చరణపై దృష్టి పెట్టడమే తన విజయ రహస్యమని వెన్నెల పేర్కొంది.ఈ సందర్భంగా ఇచ్ఛాపురం పట్టణ ప్రజలు, బంధుమిత్రులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు వెన్నెలను అభినందిస్తూ ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఒక సాధారణ వ్యాపార కుటుంబానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని, నిరంతర శ్రమతో ముందుకు సాగితే ఎలాంటి పరీక్షలోనైనా విజయాన్ని సాధించవచ్చని వెన్నెల విజయం మరోసారి నిరూపించింది ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన ఓ విద్యార్థిని సాధించిన ఈ ఘనతతో స్థానికంగా ఆనంద వాతావరణం నెలకొంది.

## పెండెం దొరబాబుకు దరఖాస్తు అందజేసిన తుమ్మల శ్యాం కిషోర్



**కాకినాడ జిల్లా జూలై 5 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** జనసేన పార్టీ సంస్థాగత బలోపేతానికి చేపట్టిన నిర్మాణ సారథుల కమిటీల ఏర్పాటులో భాగంగా,అనకాపల్లి పార్లమెంట్ నిర్మాణ సారథుల కమిటీ సభ్యుడు తుమ్మల శ్యాం కిషోర్ తన దరఖాస్తును అనకాపల్లిలోని పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ నిర్మాణ సారథుల అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే పెండం దొరబాబుకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా తుమ్మల శ్యాం కిషోర్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం కలిగిన ప్రతి కార్యకర్తకు నాయకత్వ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్మాణ సారథుల కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు.సామాన్య కార్యకర్తలను సైతం నాయకులుగా తీర్చిదిద్దే దిశగా పార్టీ ముందుకు సాగడం శుభపరిణామమని పేర్కొన్నారు.కార్యకర్తలందరినీ పార్టీ నిర్మాణంలో భాగస్వాములను చేస్తూ జనసేనను మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో తీసుకున్న ఈ నిర్ణయానికి అధినేత పవన్ కళ్యాణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిసాము..చదువుల చెట్టు నీడలో అంటూ

**తిమ్మాపురం జయం అదేప్ప , జడ్.పి.హెచ్.ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక**





**కంబదూరు జూలై 5:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిసాము.. చదువుల చెట్టు నీడలో అంటూ తిమ్మాపురం జయం అదేప్ప, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1999-2000 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఇక్కడ చదువుకున్న పూర్వ విద్యార్థులు26 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్నారు. ఉన్నత విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలు, మంచి ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడిన వారంతా ఒకే చోటకు చేరుకుని ఆప్యాయంగా పలకరించుకొని, తమ బాల్య జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, నిక్ నేమ్ లతో పిలుచుకున్నారు. తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆనాడు పాఠాలు నేర్పించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.26 ఏళ్ల నాటి విద్యార్థులను చూసిన ఉపాధ్యాయులు తన్మయత్వంతో మునిగిపోయారు.

## ముద్రగడ త్వరగా కోలుకోవాలని ప్రత్తిపాడులో ప్రత్యేక పూజలు

--రామాలయం నుంచి తొలి తిరుపతి వరకు వైసీపీ శ్రేణుల పాదయాత్ర



**కాకినాడ జిల్లా జూలై 5 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల్లోకి రావాలని ఆకాంక్షిస్తూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రస్తుతం హైదరాబాద్‌లోని సింధు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ముద్రగడ ఆరోగ్యం మెరుగుపడాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు.ప్రత్తిపాడు గ్రామంలోని స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేడిబోయిన చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది యువకులు,వైసీపీ శ్రేణులు తొలి తిరుపతి శ్రీ శృంగార వల్లభ స్వామి (వెంకటేశ్వర స్వామి) ఆలయానికి పాదయాత్ర చేపట్టారు.ఆలయానికి చేరుకున్న తర్వాత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ముద్రగడ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజా జీవితంలోకి తిరిగి రావాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గుడాల వెంకటరత్నం,వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దలే చిట్టిబాబు,శేరు కృష్ణ,నాయకులు పినిశెట్టి ప్రకాష్,చిలకమర్తి వెంకటరమణ,పిల్లా చిట్టిబాబు తదితర వైసీపీ నాయకులు,కార్యకర్తలు,ముద్రగడ అభిమానులు పాల్గొన్నారు.

## బ్రహ్మం గారి నివాస గృహాశీ పు:నిర్మాణమునకు 2,00,016 విరాళం



**బ్రహ్మంగారిమఠం -ప్రజా జ్యోతి జూలై 05** మండల కేంద్రంలోని భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కందిమల్లాయపల్లెలో నివాసం చేసిన గృహ పున: నిర్మాణమునకు ప్రకాశం జిల్లా, వలేటివారిపాలెం మండలం, సింగమనేని పల్లె గ్రామ వాస్తవ్యులు అయిన పునాటి రమేష్ ధర్మపత్ని రమాదేవి గార్లు తమ వంతు సాయంగా 2,00,016 రెండు లక్షల పదహారు రూపాయలను మఠం కార్యాలయంలో సిబ్బంది వేణు గోపాల్, సుబ్బారాయుడు, శ్రీనివాసులకు నగదు అందజేశారు. వారికి మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారి ఆజ్ఞ మేరకు ఆలయ మర్యాదలతో శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎవరైనా భక్తులు నివాస గృహ పునం: నిర్మాణం నకు భాగస్వాములు కావాలనుకున్న వారు మఠం కార్యాలయం లో సంప్రదించగలరని తెలిపారు.

## నెల్లూరు పట్టణములో పిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యములో వృద్ధాప్య పింఛన్లు పంపిణీ........



**చాగలమర్రి , జులై 05( ప్రజాజ్యోతి న్యూస్ );** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన నెల్లూరు పట్టణములో ముక్కాల ద్వారక నాద్ మిత్ర మండలి మహిళా విభాగంలో ఏకగ్రీవంగా మహిళలు ఎన్నికయ్యారు.మహిళా విభాగం అధ్యక్షురాలుగా కొత్త లక్ష్మీ , ఉప అధ్యక్షురాలుగా కావలి అలేఖ్య ప్రధాన కార్యదర్శిగా ముచ్చర్ల సుష్మ , కోశాధికారిగా వాయుగుండ్ల ప్రసన్న లక్ష్మీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం ఉదయం పి ఎన్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యములో దాదాపుగా 20 మంది వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు.ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల సుష్మ మాట్లాడుతూ ఇలా ఒక్కొక్క స్పాన్సర్ తో ప్రతి నెల వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

## ఓటర్ సర్వేకు సహకరించండి ఎలకల శ్రీనివాస్



**పోదూరు, (ప్రజజ్యోతి), - జులై -05 :** పోదూరు మండలం జిన్నూరు గ్రామంలో ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ సర్వే శరవేగం గా జరుగుతోందని పోదూరు గ్రామ మాజీ ఉపసర్పంచి, బి ఎల్ ఎ ఎలకల శ్రీనివాస్ అన్నా రు. జిన్నూరులో 11వ బూత్ లో ఓటర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ దొంగ ఓట్లు, వాటర్ జాబితాలో అవకతవకలు చోటు చేసుకోకుండా ఎన్నికల కమిషన్ సమర్థవంతంగా సర్ ఓటర్ సర్వే ఉద్దేశం అన్నారు. ఖచ్చితమైన ఓటర్ జాబితాను రూపొందించేందుకే సర్ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఓటర్లు అధికారులకు బూత్ కన్వీనర్లకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అధికారిని హసీనా, బి ఎల్ ఓ రావూరి సూర్య కుమారి పాల్గొన్నారు.

# ఓ అద్భుతమైన అవకాశం!.. జనసేన పార్టీ మీకోసం!...







**మండలఅధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**

**వి.ఆర్.పురం,జులై5(ప్రజాజ్యోతి ప్రతినిధి)** జనసేనపార్టీ స్థాపించిన దగ్గర నుండి,జనసేన పార్టీ కోసం నిరంతరం శ్రమించిన ప్రతీ కార్యకర్తకు జనసేన పార్టీ,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,వెన్నంటే ఉంటారని రాష్ట్ర ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు,వివరించారని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,స్పష్టం చేశారు.ఆదివారం ఆయన మీడియాకు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రంపచోడవరం కేంద్రంగా జరిగిన జనసేనపార్టీ నిర్మాణ సారధుల సమాచార కమిటీ సమావేశానికి, వరరామచంద్రాపురం నుండి పాల్గొనడం జరిగిందని వివరించారు.ఈ కార్యక్రమానికి జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఎమ్మెల్సీ శ్రీ కొణిదెల నాగబాబు, ముఖ్యఅతిథిగా విచ్చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ స్థాపించిన దగ్గర నుండి కష్టపడిన ప్రతి కార్యకర్తకు జనసేన పార్టీ వెన్నంటే ఉంటుందని, మన అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, కార్యకర్తలకు ఒక సువర్ణ అవకాశం ఇచ్చారని చెప్పారు. కార్యకర్తల నుండి నాయకుడిగా ఎదిగేందుకు ఇదేమంచి తరుణమని,జనసేన పార్టీ ప్రతిఒక్క కార్యకర్తకి గుర్తింపు కలిపిస్తుందని అన్నారు.రానున్నకాలంలో ప్రతిఒక్కరూ పార్టీకోసం సైనికులుగా కష్టపడి పనిచేసి పార్టీని గ్రామాల్లో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.మండల కేంద్రాల్లో జనసేన పార్టీకి బలమైన పునాదులు వేయాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానంలో గెలిచేందుకు కృషి చేయాలని,అవసరమైన సహాయ సహకారాలు,చేస్తామని వివరించారు.మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మాట్లాడుతూ,కార్యక్రమంలో పాల్గొని వివిధపదవుల కొరకు దరఖాస్తులు చేశామని,పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ను ముంపుమండలాల పర్యటననిర్వహించాలని,విజ్ఞప్తి చేశామని తెలిపారు.ముంపు మండలాల సమస్యలన్నీ,ఉప ముఖ్యమంత్రి, కొణిదెల పవన్ కళ్యాణ్,దృష్టికి తీసుకువెళ్లాలని కోరడం జరిగిందని చెప్పారు. ప్రతీ కార్యకర్త పార్టీ నిర్మాణంలో కలసి రావాలని కోరారు. పార్టీని అగ్రగామిగా నిలిపేందుకు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,అభిమానులు పార్టీ కార్యకర్తలు,మెగా అభిమానులు ముందుండి పని చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు భవిష్యత్ అద్భుతంగా ఉంటుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో, వీరమహిళ, మండల ఉపాధ్యక్షురాలు బాగుల ప్రమీళా రాణి,ఉపాధ్యక్షులు కనుగుల శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి బాగుల అంజనరావు, సీనియర్ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్, యూత్ నాయకులు పెదపెట్ల పవన్ కళ్యాణ్,సహాయ కార్యదర్శులు ముంజపు శ్రీరామ్,మాచర్ల వేణుబాబు,మాదిరెడ్డి బోసు,కొత్తూరి శేషు, గూటాల సమ్మరాజు,కెచ్చల పోసిరెడ్డి,కోట్ల రామ్మోహన్ రెడ్డి,అందెల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహా గురుకులం లో రెండవ విద్యా సంవత్సరం ప్రారంభమైన విద్యార్థుల సమస్యలకు పరిష్కారమెక్కడా?

**సిపిఐ మండల కార్యదర్శి పెద్దలపల్లి ప్రభాకర్**



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జూలై 5** మండల కేంద్రంలోని మహా గురుకులంలో రెండవ విద్యా సంవత్సరం ప్రారంభమైన విద్యార్థుల వసతులపై జిల్లా అధికారుల నిర్లక్ష్యం వీడలేదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిపిఐ మండల కార్యదర్శి పెద్దలపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. గత విద్యా సంవత్సరం ప్రారంభంలో ఎంతో అట్టహాసంగా ప్రారంభం చేసిన మహా గురుకులం రెండవ విద్యా సంవత్సరం ప్రారంభమైన కూడా అక్కడ ఉంటున్న విద్యార్థులకు సరైన వసతులు కల్పించకుండా వారి సమస్యలు పరిష్కరించకుండా అక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థుల సమస్యలను గాలికోదిలారని వారు పేర్కొన్నారు. విద్యార్థుల మౌలిక వసతులైన త్రాగడానికి సరైన నీటి సదుపాయం లేకుండా అదే విధంగా స్నానం చేయడానికి నీరు మరియు మరుగుదొడ్లు అపరిశుభ్రంగా మరుగుదొడ్లల్లోకి నీరు సరఫరా ఆగిపోయిన విద్యార్థుల బాగోగులు చూడాల్సిన ప్రిన్సిపల్ కనీసం విద్యార్థుల మౌలిక వసతులపై చర్యలు తీసుకోకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అక్కడ విద్యార్థుల పరిస్థితిని పట్టించుకునే నాధుడే లేడని వారు ఆరోపించారు. మహా గురుకులంలో ఈ విద్యా సంవత్సరం విద్యార్థులు భారీ స్థాయిలో పెరిగారని దాదాపు 800 పైగా విద్యార్థులు ఉన్నారని అందులో 300 పైచిలుకు కొత్త విద్యార్థులు చేరారని అయితే అక్కడ విద్యార్థులకు సరిపడా తరగతి గదులు హాస్టల్ వసతి లేకపోవడంతో చాలామంది విద్యార్థులు వేణుదిరిగి వెళ్తున్నారని తక్షణమే పాత గురుకుల పాఠశాల విద్యార్థులను పాత గురుకుల పాఠశాలకు తరలించి ఈ విద్యా సంవత్సరం వచ్చిన విద్యార్థులను మహా గురుకులంలో ఉంచి భవిష్యత్తులో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పాత గురుకులంలో ఉన్న విద్యార్థులను మహా గురుకులంలోకి తరలించడంతో సరైన సిబ్బంది, వర్కర్లు కొరతతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో ఉన్న పాత గురుకులాన్ని ఈ విద్యా సంవత్సరంలో యధావిధిగా కొనసాగించి మహా గురుకులంకి కొత్త అడ్మిషన్లు చేర్చుకొని స్కూలును అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుడిమె సురేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# టెట్ అభ్యర్థులకు అండగా యుటిఎఫ్





**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 5 (ప్రజా జ్యోతి)** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పై భయాందోళనలు వీడాలని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం బద్వేలు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టెట్ ఉచిత కోచింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఎన్సీటిఈ మార్గదర్శకాలకు అనుగుణంగా 2028 ఆగస్టు 31 లోపు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులంతా టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాల్సి ఉందని, దీనిపై కొందరు ఉపాధ్యాయులలో ఆందోళన నెలకొని ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యాబోధన ఒకవైపు, కుటుంబ బాధ్యతలు మరొక వైపు చూస్తూ టెట్ పరీక్షకు ప్రిపేర్ కావడం ఇబ్బందికరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల్లో ఉన్న భయాందోళనలను పోగొట్టేందుకు యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని తాలూకా కేంద్రాల్లో ఉపాధ్యాయులకు ఉచిత కోచింగ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాలకవర్గాలు సుప్రీంకోర్టు తీర్పును కారణంగా చూపి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష ఉత్తీర్ణతను తప్పనిసరి చేయడం సహేతుకం కాదన్నారు. బోధనలో అపార అనుభవం ఉన్న ఉపాధ్యాయులను ఇప్పుడు టెట్ పరీక్ష ఉత్తీర్ణత సాధించాలనడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. ఉపాధ్యాయులలో నెలకొని ఉన్న ఆందోళనను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి విద్యాహక్కు చట్టం 23 (1) కి సవరణ చేపట్టి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆలోపు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహించాలని కోరారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులంతా టెట్ పరీక్ష పై దృష్టి కేంద్రీకరించి, సన్నద్ధతకు సమయం వెచ్చిస్తే పాఠశాలల్లో విద్య బోధన కుంటుపడుతుందని ఆయన పేర్కొన్నారు. యుటిఎఫ్ ఒకవైపు టెట్ పరీక్ష రద్దుకు పోరాటాలు చేస్తూనే మరోవైపు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం ద్వారా టెట్ ఉత్తీర్ణత పొందేందుకు కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. టెట్ ఉత్తీర్ణతపై ఉపాధ్యాయులెవరూ ఆందోళనకు గురికావలసిన అవసరం లేదని, ఉపాధ్యాయులు టెట్ పాస్ అయ్యేందుకు అవసరమైన కృషిని యుటిఎఫ్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. టెట్ పరీక్ష సులభంగా పాస్ అయ్యేందుకు యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నామ మాత్రపు ఖరీదుతో పుస్తకాలు రూపొందించి అందుబాటులోకి తెచ్చామన్నారు. రాష్ట్రంలో పేరెన్నికగన్న నిపుణులైన ఫ్యాకల్టీతో కోచింగ్ నిర్వహిస్తున్నామన్నారు. అవకాశాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగపరుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తరగతులలో టెట్ బోధకులు బి.మస్తాన్ ఖాన్ ట్రై మెథడ్స్ బోధించారు. బోధనా పద్ధతుల్లోని విధానాలను విశ్లేషణాత్మకంగా వివరించారు. టెట్ ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన విధానాలను సులభరీతిలో బోధించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సుధాకర్, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ టి.శివ ప్రసాద్, అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ వీరదాసరి క్రిస్టఫర్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఎన్.పవన్ కుమార్, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, సి.కంచిరెడ్డి, ట్రెజరర్ ఎ.లాజరస్, గోపవరం మండల అధ్యక్షులు ఎస్.మస్తాన్ వలి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాలా శ్రీనివాసుల రెడ్డి, సి.హెచ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి లక్ష్మణ కుమార్



**పోడూరు, (ప్రజా జ్యోతి), - జులై -05 :** దివ్యాంగులు (విభిన్న ప్రతిభావంతులు) సమస్యలను వెంటనే పరిష్కరించాలని పోడూరు దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుత్తుల లక్ష్మణ కుమార్ డిమాండ్ చేశారు. పోడూరులో ఆదివారం ఆయన అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలపై చర్చించి పరిష్కారం కోరుతూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల సాధనకు సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలోపలికి దివ్యాంగులు వెళ్లేందుకు వీలుగా తప్పనిసరిగా ర్యాంపులు ఏర్పాటు చేయాలి. వీల్ చైర్స్ సదుపాయం అందించాలి. చౌక దుకాణాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులు దివ్యాంగులందరి ఇంటికి వెళ్లి డీలర్లు అందించాలి. కానీ మీ పేర్లు ఆన్‌లైన్‌లో చూపించడం లేదంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.అర్హత కలిగిన ప్రతి దివ్యాంగునికి, వివాహంతో సంబంధం లేకుండా కార్డులు అందించాలని కోరారు. దివ్యాంగులందరికీ ఇండ్ల స్థలం కేటాయించాలి. ప్రభుత్వమే ఉచితంగా ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గ స్థాయిలో 'ట్రాక్ వైస్' సర్టిఫికేట్ లేనటువంటి దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఒక అధికారిక క్యాంప్ నిర్వహించి, వారందరికీ ట్రైన్ పాస్ మంజూరు చేరని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు: గుత్తుల లక్ష్మణ కుమార్, ఉపాధ్యక్షుడు: ఎన్.లక్ష్మి వెంకట రమణ,కోశాధికారి: బి.కుమారి, కమిటీ సభ్యులు వి.వెంకటేశలు, ఎం.సోమేశ్వరావు, గుబ్బల శ్రీను, కె.శిరీష, కళ్యాణి, గుబ్బల సుబ్రహ్మణ్యం తదితరులు దివ్యాంగుల పాల్గొన్నారు.

## సర్ పై దోసలుడికి గ్రామంలో ఓటర్లకు అవగాహన



**గుంతకల్లు జులై 5 (ప్రజా జ్యోతి):** ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ఓటర్లు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తాసిల్దార్, టిడిపి గుంతకల్లు నియోజకవర్గం అధికార ప్రతినిధి యూనిట్ ఇన్చార్జి బండారి పురుషోత్తం దోసలుడికి గ్రామ ఓటర్లకు సూచించారు. గుంతకల్లు మండలంలోని దోసలుడికి గ్రామం లో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాలతో గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి సూచనలతో ఆదివారం బుగ్గ సంఘం, దోసలుడికి గ్రామాలలో సర్ పైన ఓటర్లకు అవగాహన కల్పిస్తు ఆలాగే ఓటర్ ఫారం ను ఎలానింపాలో తెలియజే స్తూ, ఓటర్ ఫారం వెరిఫికేషన్ చేస్తూ ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో బి ఎల్ ఓ ప్రమీల, ఆర్ డబ్ల్యూ డి ఈ ఈ, డిప్యూటీ తహసీల్దార్, వీఆర్వో, అంగన్వాడీ వర్కర్స్, సచివాలయ సిబ్బంది. గుంతకల్లు నియోజకవర్గం అధికారప్రతినిధి యూనిట్ ఇంచార్జి బండారి పురుషోత్తం మరియు కూటమి ప్రభుత్వం నాయుకులు పాల్గొన్నారు.

## జనసేన అగ్రనేత నాగబాబును కలిసిన చింతూరుమండల గిరిజన జనసైనికుడు ఉయక వెంకటేష్



**చింతూరు, జులై 5: ప్రజాజ్యోతి** జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార కమిటీ సమావేశం సందర్భంగా చింతూరు మండల గిరిజన జనసేన నాయకుడు ఉయక వెంకటేష్ జనసేన అగ్రనేత కోణిదల నాగబాబు ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చింతూరు మండల కమిటీలో పార్టీ కోసం కృషి చేస్తున్న కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని వుయిక వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన నాగబాబు అర్హులైన గిరిజన కార్యకర్తలకు తప్పకుండా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు కారణంగా చింతూరు మండలంలో నెలకొన్న ముంపు సమస్యలను. గిరిజనుల సమస్యలను వెంకటేష్ నాగబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఆయన పర్యటించేలా కృషి చేస్తానని నాగబాబు పేర్కొన్నట్లు వెల్లడించారు.

## ఓటర్ సర్వేకు సహకరించండి: ఎలకల శ్రీనివాస్

**పోడూరు, (ప్రజజ్యోతి), - జులై -05 :** పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ సర్వే శరవేగంగా జరుగుతోందని పోడూరు గ్రామ మాజీ ఉపసర్పంచి, బి ఎల్ ఎ ఎలకల శ్రీనివాస్ అన్నారు. జిన్నూరులో 11వ బూత్ లో ఓటర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ దొంగ ఓట్లు, వాటర్ జాబితాలో అవకతవకలు చోటు చేసుకోకుండా ఎన్నికల కమిషన్ సమర్థవంతంగా సర్ ఓటర్ సర్వే ఉద్దేశం అన్నారు. ఖచ్చితమైన ఓటర్ జాబితాను రూపొందించేందుకే సర్ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఓటర్లు అధికారులకు బూత్ కన్వీనర్లకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అధికారిని హసీనా, బి ఎల్ ఓ రావూరి సూర్య కుమారి పాల్గొన్నారు.



# గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి పోలీస్ అధికారుల పిలుపు

**చింతలగూడెంలో అవగాహన సదస్సులో పాల్గొన్న సీఐలు వి. కృష్ణ, ఎం. కన్నపరాజు, ఎస్ఐ జి. అప్పలరాజు**
**మహిళల భద్రత, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు**



**ఎటపాక, జూలై 05 (ప్రజాజ్యోతి):** గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని పోలీస్ అధికారులు పిలుపునిచ్చారు. పోలవరం జిల్లా ఎటపాక మండలం చింతలగూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన పోలీస్ అవగాహన సదస్సులో మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల భద్రత, రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి. కృష్ణ, పోలవరం జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ఎం. కన్నపరాజు, ఎటపాక పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. అప్పలరాజు పోలీస్ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి విక్రయం, మాదకద్రవ్యాల రవాణా లేదా ఇతర అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళల భద్రతకు ప్రభుత్వం, పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వేధింపులకు గురైన మహిళలు నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, అనుమానాస్పద వ్యక్తులు లేదా అక్రమ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ జనార్ధన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**బనగానపల్లె రామాపురం ప్రజాజ్యోతి:జులై=5** రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా అవుకు మండలం రామాపురం గ్రామం నందు అవుకు మండల టీడీపీ అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి గారి ఆఫీస్ నందు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అవుకు మండల టిడిపి అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి మరియు రామాపురం గ్రామ టిడిపి నాయకులు , రామాపురం గ్రామ ప్రజలు....

## రాష్ట్ర మంత్రి శ్రీబీసీ జనార్ధన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి



**బనగానపల్లె:జులై=5 ప్రజాజ్యోతి** రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారి జన్మదినం పురస్కరించుకుని బనగానపల్లె పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంగణం నందు బీసీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై కేక్ కటింగ్ చేసిన శ్రీమతి బీసీ ఇందిరా రెడ్డి . అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపిన కౌతాళం వైఎస్ఆర్సిపి యువ నాయకులు దాట్ల సుబ్బరాజు



**కౌతాళం,జులై 05 ప్రజా జ్యోతి** విజయ్ కుమార్ ఏ ఎస్ ఐ ( ఎస్ బి) వారి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని వారి నూతన దాంపత్య జీవితం ఆనందంగా నిండు నూరేళ్లు జీవించాలని వారిని ఆశీర్వదించడం జరిగినది.ఈ వేడుకలో పాల్గొన్నందుకు విజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. అనంతరం కుంటనహాల్లో జరిగిన వివాహ వేడుకలకు మరియు తిప్పలదొడ్డి గ్రామంలో జరిగిన వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకలలో వైఎస్సార్ సీపీ నాయకులు గణపతి రాజు, కుమార్ రాజు,డాక్టర్ అప్పులు, రాజ్యహమ్మద్, ఆనంద్, ఉపేంద్ర గౌడ్, సత్య గౌడ్,రాము, డ్రైవర్ లింగన్న, మూలేమాన్ నరసింహులు, ఎన్టీఆర్ నగర్ ఆనంద్, వీరేష్,సాయిబాబా, మోదిన్ సాబ్, దాట్ల యూత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్

**పొందూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రెండు రోజులపాటు నిరసన కార్యక్రమం**



**పొందూరు:: ప్రజాజ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్. నెం.396 ప్రకారం పీపీపీ విధానంలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే) ఏర్పాటు చేయాలని నిర్ణయించడాన్ని వ్యతిరేకిస్తూ శ్రీకాకుళం జిల్లా దస్తావేజు లేఖరులు రెండు రోజుల పాటు పెన్‌డౌన్ కార్యక్రమం చేపట్టనున్నారు. జూలై 6, 7 తేదీల్లో జిల్లాలోని అన్ని సబ్-రిజిస్ట్రార్, జాయింట్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో విధులు బహిష్కరిస్తూ నిరసన తెలపనున్నట్లు దస్తావేజు లేఖరుల ప్రతినిధులు ప్రకటించారు. ఈ విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలు, కక్షిదారులు తమ నిరసనకు సహకరించి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

## గణేష్ నగర్‌లో ఘనంగా పారిశుధ్య పనులు: పాతిన రమణమూర్తి ఆధ్వర్యంలో మేజర్ డ్రైవ్



**ఆమదాలవలస::: ప్రజాజ్యోతి** స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు గణేష్ నగర్‌లో ఆదివారం పారిశుధ్య పనులు ముమ్మరంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ (టిడిపి) సీనియర్ నాయకులు పాతిన రమణమూర్తి ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు.గణేష్ నగర్ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, డ్రైనేజీలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా పాతిన రమణమూర్తి మాట్లాడుతూ.. వార్డు ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా ఈ పారిశుధ్య పనులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి కార్యకర్తలు, స్థానిక యువకులు గణేష్ నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని పనులను విజయవంతం చేశారు. తమ వార్డులో పారిశుధ్య పనులు చేయించినందుకు కాలనీ ప్రజలు పాతిన రమణమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఏఎస్సై సురేష్ రెడ్డి మృతి,తమ్మరాజుపల్లె సమీపంలో విషాదం అనంతపురం నుంచి తిరుగు ప్రయాణంలో ప్రమాదం,




**నంద్యాలఆళ్లగడ్డ:జూలై=5, ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్సై)గా విధులు నిర్వహిస్తున్న సురేష్ రెడ్డి ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. తమ్మరాజుపల్లె సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం.కుటుంబ సభ్యులతో కలిసి అనంతపురంలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరై తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు తెలిసింది. ప్రమాదంలో ఏఎస్సై సురేష్ రెడ్డి తీవ్రంగా గాయపడగా, అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.ఈ విషాద వార్త పోలీసు శాఖలో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. విషయం తెలుసుకున్న సహచర పోలీసులు, స్నేహితులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, ప్రమాదానికి గల కారణాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

# పట్టాదారు పాసుపుస్తకాలు పై రైతులు ఫోటోలు మాత్రమే ఉంటాయి నాయకులు ఫోటోలు ఉండవు

**రైతన్నను అభివృద్ధి చేయడమే కూటమిప్రభుత్వ లక్ష్యం... ఎమ్మెల్యే కూన రవి కుమార్**

**నియోజకవర్గంలో ఏపీప్రభుత్వ రాజముద్రతో కూడినపట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ**





**ఆమదాలవలసబిపొందూరు:: ప్రజాజ్యోతి** అర్హులైన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేసిన ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ఆముదాలవలస నియోజక వర్గంలోని పొందూరు మండలం కింతలి గ్రామంలో ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆముదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై అర్హులైన రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ కాలంలో రెవెన్యూ వ్యవస్థలో ఎన్నో తప్పులు జరిగాని రైతుల పాస్ పుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి బొమ్మలు వేయడం రైతులు అభద్రత భావానికి లోనయ్యారని అందుకే కూటమి ప్రభుత్వం వచ్చిన మరుక్షణమే తప్పులు సరిదిద్దామని ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు రైతుల పేరు తయారుచేసి ఇవ్వడం జరుగుతుందని, రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతుల భూములకు శాశ్వత గుర్తింపు కల్పించడంతో పాటు భూ యాజమాన్య హక్కులకు మరింత భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తోందన్నారు. ఈ పాస్ పుస్తకాలు రైతులకు చట్టపరంగా మరింత బలాన్ని ఇవ్వడమే కాకుండా భూములకు సంబంధించిన అన్ని ప్రభుత్వ సేవలను సులభంగా పొందేందుకు ఉపయోగపడతాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రెవెన్యూ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువ చేసేలా చర్యలు తీసుకుంటోందన్నారు. భూముల రికార్డుల నిర్వహణలో సాంకేతికతను వినియోగిస్తూ రైతులకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.రైతుల భూములకు సంబంధించిన వివాదాల పరిష్కారం, రికార్డుల నవీకరణ, వారసత్వ మార్పులు, ఇతర రెవెన్యూ సేవలను సకాలంలో అందించేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. రైతులకు అవసరమైన ప్రతి ప్రభుత్వ సేవ గ్రామస్థాయిలోనే అందుబాటులోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చిగురుపల్లి రామ్మోహన్, టిడిపి సెక్రెటరీ సీపాన శ్రీ రంగనాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ అన్నేపు రాము,బాడన శేషగిరి, చిన్న రంగ బలగ శంకర్ భాస్కర్, బీసీ అధ్యక్షులు చింతాడ వాసు, ఎంపిటిసి హనుమంతరావు, మాజీసర్పంచ్ పైడి రాంప్రసాద్, మాజీ సర్పంచ్ ధవళ గణపతి వెంకటేష్, వ్యవసాయ శాఖ ఏవో శ్రీనివాసరావు,కూటమి ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు, రెవెన్యూ శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలుగ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదంలో మృతి చెందిన జీవన్ కుమార్ కుటుంబానికి టీడీపీపార్టీనుండి రూ.5 లక్షల

**ప్రమాద బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్**




**బూర్జ::: ప్రజాజ్యోతి** ఆమదాలవలస నియోజకవర్గంలోని బూర్జ మండలం ఉప్పినవలస గ్రామానికి చెందిన కపీరు జీవన్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా నిలిచింది. ఈ సందర్భంగా ఆమదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ జీవన్ కుమార్ ఆయన భార్య లక్ష్మికి తెలుగుదేశం పార్టీ తరఫున మంజూరైన రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ, కుటుంబ పెద్దను కోల్పోయిన జీవన్ కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం తెలుగుదేశం పార్టీ బాధ్యతగా భావిస్తుందని తెలిపారు. ప్రమాద బీమా ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం కుటుంబానికి కొంతైనా ఊరటనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఆనేపు రామ కృష్ణ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాగు దూరమాయె.. బతుకు భారమాయె..

కొండాపూర్ మండలం మునిదేవునిపల్లికి చెందిన ఎర్రోళ్ల రామయ్యకు మూడెకరాల భూమి ఉంది. కంది పంట సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. భార్యతో పాటు కుమారుడు, ముగ్గురు ఆడ పిల్లలున్నారు. పరిశ్రమల స్థాపన నిమిత్తం భూమి కోల్పోవడంతో తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. ఇదే గ్రామానికి చెందిన నర్సగొల్ల చిన్న చంద్రయ్యకు రెండెకరాలు ఉంది. భార్యతో పాటు కుమారుడు ఇద్దరు ఆడపిల్లలున్నారు. గతంలో జొన్న పంట వేశారు. వానా కాలంలో ఎలాంటి పంటలు సాగు చేయొద్దని అధికారులు చెప్పడంతో బతుకు భారమైంది.

**293 ఎకరాలు కేటాయింపు**

కొండాపూర్ మండలం మునిదేవునిపల్లిలోని సర్వే నంబరు 92లో 293.17 ఎకరాల్లో అసైన్డ్ భూమి ఉంది. ఇందులో 252 మంది ఎస్సీ, బీసీ, ఓసీలకు చెందిన రైతులున్నారు. పట్టణీకరణ చెందడం.. పరిశ్రమలు ఏర్పాటు కావడంతో ఆయా భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఇక తమ భూముల విలువ సైతం పెరిగిందనుకున్న తరుణంలో కర్షకుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లింది. గతేడాది ఇక్కడ పరిశ్రమల స్థాపనకు టీజీఐఐసీకి భూమిని కేటాయించింది. బహిరంగ మార్కెట్ ధరలకు అనుగుణంగా ఎకరానికి రూ. 2 కోట్ల చొప్పున నష్టపరిహారంతో పాటు ఇంటికో ఉద్యోగం, 200 గజాల ప్లాట్లు ఇవ్వాలని గతేడాది నవంబరులో జరిగిన భూసేకరణ గ్రామసభల్లో రైతులు అధికారులను డిమాండు చేశారు. అయితే ఎకరానికి రూ. 22.70 లక్షల చొప్పున మాత్రమే చెల్లిస్తామని వారు ప్రకటించారు.



**కుటుంబ అవసరాలు తీరేదెలా**

మునిదేవునిపల్లిలో రైతులకు చెందిన భూమిలో నాలుగు నెలల క్రితం అధికారులు సర్వే చేశారు. నోటిఫికేషన్ జారీ చేశారు. అభ్యంతరాలుంటే తెలియజేయాలని ఇచ్చిన 60 రోజుల గడువు సైతం పూర్తయింది. పరిహారం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఎకరానికి రూ.22.70 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని అధికారులు ప్రకటించినా ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు నయాపైసా రాలేదు. దీంతో వారంతా ఆందోళనకు గురవుతున్నారు. చేతిలో డబ్బు లేదు. కుటుం బాల అవసరాలు, పిల్లల చదువులు, ఆడబిడ్డల వివాహాలు, అనారోగ్యంతో పాటు పలు రకాల సమస్యలతో బాధపడుతు న్నారు. పరిహారం త్వరగా చెల్లించి ఆదుకోవాలని కోరుతున్నారు.

**వారంలో డబ్బులు జమ చేస్తాం**

మునిదేవునిపల్లిలో పరిశ్రమల పార్కు ఏర్పాటు కోసం భూసేకరణ పూర్తయింది. రైతుల భూములను గుర్తించాం. నోటీసులు కూడా ఇచ్చాం. ఇప్పటికే ఆయా భూములను స్వాధీనం చేసుకున్నాం. నష్ట పరిహారం కోసం ప్రభుత్వానికి నివేదిక పంపాం. వారంలో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకుంటాం. ఈ విషయంలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగదు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో లక్కిరెడ్డిపల్లి

**సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాల్ల శ్రీనివాసులు**



**లక్కిరెడ్డిపల్లి, జూలై 05 ప్రజా జ్యోతి** లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాల్ల శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ "పేరు గొప్ప ఊరు దిబ్బ" అన్న చందంగా లక్కిరెడ్డిపల్లి పరిస్థితి మారిందన్నారు. ప్రభుత్వ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ట్రెజరీ కార్యాలయం, ఐసిడిఎస్ కార్యాలయం, అగ్రికల్చర్ కార్యాలయం తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి తగిన ప్రభుత్వ స్థలాలు ఉన్నప్పటికీ, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం మరియు పాలకుల చిత్తశుద్ధి లేకపోవడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని విమర్శించారు. 1985లో స్థాపించబడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేటికీ సరైన సౌకర్యాల కోసం ఎదురు చూస్తోందన్నారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు. మండల కేంద్రంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ప్రజలకు అవసరమైన ప్రజా మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయాలు, రైతు బజారు, ప్రభుత్వ ఐటిఐ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. మేజర్ పంచాయతీకి తగిన స్థాయిలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, అనేక వీధుల్లో వీధి దీపాలు పనిచేయకపోవడం, సీసీ రోడ్ల కొరతతో ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. లక్కిరెడ్డిపల్లిని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్న ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొమ్ము ఓబులేసు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు పి ఆంజనేయులు, జగన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు

**ముస్లింల పైన ప్రేమ అభిమానం ఆప్యాయత వారిని అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలన్న తాపత్రయం ఉన్న ఏకైక నాయకుడు**

**ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు**


**గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు**



**రాయచోటి జూలై 05 ప్రజా జ్యోతి** హజ్ యాత్రికులకు ఇచ్చిన హామీని ముఖ్య మంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అమలు చేశారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ ఎంబర్ కేషన్ పాయింట్ నుంచి హజ్ యాత్రకు వెళ్లిన 33 3మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆగొప్ప మనసున్న నాయకుడు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒక్కరే అని తెలిపారు ఈ ఏడాది రాష్ట్రం నుండి సుమారు 2000 మంది హజ్ యాత్రకు వెళ్ళగా వారిలో 333 మంది విజయవాడ నుండి ప్రయాణించిన వారికి అదనపు భారం తగ్గించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు గత ప్రభుత్వంలో హజ్ యాత్రికులకు వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా హజ్ యాత్రకు వెళ్లాలంటే ఎంతో ప్రయాసాలకు గురి అయ్యి వెళ్లేవారని వారి యాత్ర సులభతరం చేసేందుకు హైదరాబాదు నాంపల్లి నందు 12 అంతస్తుల హాజీ భవన్ నిర్మించి విమాన సౌకర్యం కూడా నేరుగా హైదరాబాదు నుండి జిద్దాకు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునునాయుడు గారికి దక్కుతుందని చెప్పారు హజ్ యాత్ర కు వెళ్లిన యాత్రికులు చంద్రబాబు నాయుడు గారికి గుండెలో నుండి దీవెనలు అందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు

## ఎంపీ మిధున రెడ్డి గారికి జిల్లా అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి గారికి సన్మానం

**పార్టీ కష్టకాలంలో కష్టపడే ప్రతి కార్యకర్తకి సముచితస్థానం**



**రాయచోటి జూలై 05 ప్రజా జ్యోతి** రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి గారికి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గారికి గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల పరిరక్షణ సమితి కోఆర్డినేటర్ సిబ్యాల విజయ భాస్కర్ పదవి ఇచ్చినందుకు దానికి కృతజ్ఞతగా వారికి సన్మానం చేసినారు, ఎంపీ మిధున్ రెడ్డి గారు మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో కష్టపడే పని చేసే ప్రతి కార్యకర్తకి సమచిత స్థానం ఎప్పటికీ ఉంటుందని ఆయన తెలిపారు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ అధ్యక్షులు నారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు చంద్ర నాయక్, జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ సుఖవాశి శ్యాం కుమార్. ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మాలే వెంకటరమణ, పలువురు పాల్గొన్నారువలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. "వైసీపీ పాలనలో రాయలసీమకు దక్కింది అభివృద్ధి కాదువిధ్వంసం. పెట్టుబడులు కాదు పారిపోయిన పరిశ్రమలు. ఉద్యోగాలు కాదు నిరుద్యోగం. సంక్షేమం కాదు అప్పుల భారం" అని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఇప్పుడు రాయలసీమ గురించి మాట్లాడుతున్న వైసీపీ నాయకులు ముందుగా 2021లో రద్దు చేసిన పరిశ్రమలు, ఆపేసిన ప్రాజెక్టులు, కోల్పోయిన పెట్టుబడులు, పారిపోయిన కంపెనీలపై ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# జమ్మలమడుగులో జె ఎస్ డబ్ల్యు స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం రాయలసీమ భవిష్యత్తును మార్చే చారిత్రాత్మక నిర్ణయమని

**టీడీపీ మండల కో కన్వీనర్ ఐటిడిపి రాయచోటి నియోజకవర్గం నాయకులు కసినేని మహేంద్ర నాయుడు**

**రాయచోటి జూలై 05 ప్రజా జ్యోతి** మాధవరంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాయల సీమకు రూ.4,500 కోట్ల పెట్టుబడితో కడప జిల్లాలో ప్రారంభించిన జెఎస్డబ్ల్యు స్టీల్ ప్లాంట్ వేలాది మంది యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా రాయలసీమ పారిశ్రామిక అభివృద్ధికి నూతన అధ్యాయాన్ని ప్రారంభించబోతోందని అన్నారు.గతంలో ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వాలు చేసిన పనికంటే, కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే కార్యాచరణతో ముందుకు సాగుతోందని చెప్పారు. మాటలు కాదు... చేతల్లో అభివృద్ధి చూపించడమే చంద్రబాబు ప్రభుత్వ ప్రత్యేకత అని స్పష్టం చేశారు.ప్రపంచ పెట్టుబడిదారుల్లో తిరిగి ఆంధ్రప్రదేశ్‌పై విశ్వాసం పెంచి, రాష్ట్రాన్ని పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,శ్రీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారికి,యువతకు ఉపాధి, పరిశ్రమల కోసం నిరంతరం శ్రమిస్తున్న మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి,దేశ అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి రాయలసీమ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

### రెండేళ్లలోనే అభివృద్ధి పరుగులు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం రెండేళ్లలోనే రాయలసీమ ముఖచిత్రం మారిపోయేలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని కసినేని తెలిపారు.రాయలసీమలో రూ.4.58 లక్షల కోట్ల పెట్టుబడులు, 2.76 లక్షల ఉద్యోగాల లక్ష్యం, పారిశ్రామిక కారిడార్లు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, స్టీల్ ప్లాంట్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ యూనిట్లు, ఆటోమొబైల్ రంగ అభివృద్ధి, జాతీయ రహదారుల విస్తరణ, విమానాశ్రయాల అభివృద్ధి వంటి ఎన్నో కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని వివరించారు. రూ.16,350 కోట్లతో సిమెంట్ పరిశ్రమల విస్తరణ, గ్రీన్ ఎనర్జీలో భారీ పెట్టుబడులు, కడప స్టీల్ ప్లాంట్, హైదరాబాద్--బెంగళూరు ఆరు లేన్ల రహదారి, రైల్వే కనెక్టివిటీ, గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేలు, పారిశ్రామిక పార్కులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు వంటి ఎన్నో ప్రాజెక్టులు రాయలసీమ అభివృద్ధికి బాటలు వేస్తున్నాయని పేర్కొన్నారు. అనంతపురంలో ఇసుజు, డైకిన్, ఎల్‌జీ, ఫాక్స్‌కాన్ వంటి అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం రాష్ట్రంపై పెట్టుబడిదారుల విశ్వాసానికి నిదర్శనమన్నారు. చంద్రబాబు అంటే అభివృద్ధి... జగన్ అంటే విధ్వంసం చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పట్టాలెక్కిందని, ప్రతి నిర్ణయం ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్నారని అన్నారు. మంత్రి నారా లోకేష్ గారు యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటు, ఐటీ పెట్టుబడులపై ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్రానికి కొత్త దిశ చూపుతున్నారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సహకారంతో రాష్ట్రానికి జాతీయ రహదారులు, రైల్వేలు, పరిశ్రమలు, కేంద్ర సంస్థలు, భారీ పెట్టుబడులు రావడం సాధ్యమైందని చెప్పారు. రాయలసీమ పేరు చెప్పుకుని రాజకీయాలు చేసిన వైసీపీ నాయకులు, అధికారంలో ఉన్న ఐదేళ్లలో రాయలసీమకు చేసిన మేలు ఏమిటో ప్రజలకు



సమాధానం చెప్పాలని కసినేని మహేంద్ర నాయుడు డిమాండ్ చేశారు.రాయలసీమకు పరిశ్రమలు రాలేదు... ఉద్యోగాలు రాలేదు... సాగునీరు రాలేదు... పెట్టుబడులు రాలేదు... కానీ అప్పులు, అరాచకాలు, కక్షసాధింపులు మాత్రం వచ్చాయని ఆయన విమర్శించారు. వైసీపీ పాలనలో పెట్టుబడిదారులు రాష్ట్రం నుంచి పారిపోయారని, యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. "వైసీపీ పాలనలో రాయలసీమకు దక్కింది అభివృద్ధి కాదువిధ్వంసం. పెట్టుబడులు కాదు పారిపోయిన పరిశ్రమలు. ఉద్యోగాలు కాదు నిరుద్యోగం. సంక్షేమం కాదు అప్పుల భారం" అని తీవ్రస్థాయిలో విమర్శించారు.ఇప్పుడు రాయలసీమ గురించి మాట్లాడుతున్న వైసీపీ నాయకులు ముందుగా 2021లో రద్దు చేసిన పరిశ్రమలు, ఆపేసిన ప్రాజెక్టులు, కోల్పోయిన పెట్టుబడులు, పారిపోయిన కంపెనీలపై ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్రశ్న రావణ్ ను అక్రమ అరెస్టులను ఖండించిన సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి. సురేష్

**గుంతకల్లు జూలై 5 (ప్రజా జ్యోతి):** యూట్యూబ్ జర్నలిస్ట్ ప్రశ్న రావణ్ ను కూటమి ప్రభుత్వం పోలీసులు ద్వారా పౌరుల స్వేచ్ఛను అడ్డుకొని అక్రమ అరెస్టు చేస్తూ నిర్బంధించడాని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి. సురేష్ ఈవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ యూట్యూబర్ జర్నలిస్ట్ ప్రశ్న రావణ్ ఏలూరులో జూన్ 28వ తారీఖున దళిత క్రైస్తవ ఐక్యవేదిక బహిరంగ సభలో జనసేన పార్టీ నాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను వ్యక్తిగతంగా దూషిస్తూ కించపరిచే విధంగా మాట్లాడినారని మత విద్వేషా లను రెచ్చగొట్టినాడని ఆరోపి స్తూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రావణ్ పైన అక్రమ కేసులను బనాయిస్తూ వివిధ ప్రాంతాల లో కేసులను నమోదు చేసి వరుస అరెస్టు లను చేస్తూ కోర్టులు వెంటనే బెయిల్ ఇస్తుండడంతో మరల వెంటనే వేరే ప్రాంతా లలో రావణ్ ను పోలీసులు అరెస్టు చేయడం జరుగుతు న్నది. ఈ విధంగా అరెస్టులు చేసి నిర్బంధించడం అంటే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 జీవించే హక్కు వాక్ స్వాతంత్రపు హక్కుల ను హరించడమే అని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం చర్యల ను తీవ్రంగా ఖండిస్తున్నా ము. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారంలోకి రాక మునుపు ప్రతిపక్ష పార్టీ నాయకులను అసభ్య పదజాలంతో బహిరంగ సభలలో మీడియా సమావేశా లలో ఊగిపోయి మాట్లాడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి యోగి ఆదిత్య నాథ్ అనుసరిస్తున్న ట్రీట్మెంట్ ను రాష్ట్రంలో అమలు చేస్తామని బహిరంగంగానే ప్రశ్నించే గొంతుకులను బెదిరిస్తూ మాట్లాడడం జరిగినది. ఇప్పుడేమో పవన్ కళ్యాణ్ అధికారంలో ఉండడంతో ప్రతిపక్ష పార్టీ నాయకులను మీడియాను సామాజిక ఉద్యమకారులు ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా భయపెట్టడా నికే జర్నలిస్టులు ప్రశ్న రావణ్, కె.వి.ఆర్ లను అక్రమ అరెస్టులను చేసి రాష్ట్ర ప్రజల ను బెదిరించడం అంటే ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని అన్నారు. భారత రాజ్యాంగం అందరికీ సమానమే ఆర్టికల్ 14 తెలుపుతు న్నది. మొదట వ్యక్తిగత దూషణలను ప్రారంభించిన జనసేన పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ మీదే క్రిమినల్ కేసులను నమోదు చేయాలి, రాష్ట్రంలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని నెలకొల్పి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తిచూపి సలహా లు సూచనలు ఇచ్చే వాటిని స్వీకరించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టాలి, కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్య లకు పాల్పడి పౌరుల హక్కు లను స్వేచ్ఛను హరిస్తే పాసిస్ట్ ప్రభుత్వాలకు పట్టిన గతే ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరిస్తున్నాము అన్నారు . ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను గుర్తించి జర్నలిస్ట్ ప్రశ్న రావణ్, కె.వి.ఆర్ లను బేసరత్తుగా విడుదల చేయా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాజకీయ కక్ష సాధింపులు ఆపాలి.. కన్నెపల్లి పంపులు ఆన్ చేయాలి

**నిజామాబాద్ / మోర్తాడ్ :** రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా, తక్షణమే కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేసి, కాళేశ్వరం జలాలను ఎత్తిపోసి రిజర్వాయర్లు నింపాలని బాల్కొండ శాసనసభ్యులు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఉన్న రాజకీయ కోపంతో, కాళేశ్వరం ప్రాజెక్టును నిరుపయోగంగా మార్చి తెలంగాణ రైతాంగం కడుపు కొట్టొద్దని రేవంత్ రెడ్డికి హితవు పలికారు. ఆదివారం మోర్తాడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాలు ముఖం చాటేశాయని, రైతులు ఆకాశం వైపు ఎదురుచూసే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు లేక ఇప్పటికీ 30 శాతానికి పైగా పంటలు వేయలేని పరిస్థితి ఉందన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు లో కేవలం 15 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉందని, ప్రస్తుతం కేవలం 1100 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో మాత్రమే వస్తోందని వివరించారు. ఎస్సారెస్పీ, కాకతీయ కెనాల్, వరద కాలువ, ప్యాకేజీ 21, గుత్ప అలీసాగర్ లిఫ్ట్ ఇతర ఐడీసీ లిఫ్ట్ లపై ఆధారపడిన నిజామాబాద్, బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్,బోధన్ నియోజకవర్గ రైతులు సాగు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎగువన గోదావరిలో నీరు లేకున్నా, ప్రాణహిత నది ద్వారా ప్రస్తుతం లక్ష క్యూసెక్కుల నీరు మేడిగడ్డ వద్దకు చేరుకుని ఆంధ్రాకు వెళ్లిపోతోందని వెల్లడించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వృథాగా పోయే జలాలను ఒడిసిపట్టి తెలంగాణ పొలాలను తడపాలనే ఉద్దేశ్యంతోనే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేశారని స్పష్టం చేశారు. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కేవలం రెండు పిల్లర్లు మాత్రమే కుంగితే, ప్రాజెక్టు మొత్తం పనికిరాకుండా పోయిందనే భ్రమలు కల్పిస్తూ రెండున్నరేళ్లుగా రేవంత్ రెడ్డి ప్రాజెక్టును పడావు పెట్టారని మండిపడ్డారు.



### చంద్రబాబు నాయుడును సంతోషపెట్టేందుకు..

డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ కింద ఎల్ అండ్ టీ సంస్థ దాదాపు రూ. 400 కోట్ల సొంత ఖర్చుతో ఉచితంగా మరమ్మతులు చేయడానికి ముందుకొచ్చినా, కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతించకపోవడం కక్ష సాధింపు చర్యలకు నిదర్శనమన్నారు. కాళేశ్వరం ద్వారా నీళ్లిస్తే ఆ ఘనత కేసీఆర్‌కు దక్కుతుందనే ఏకైక దురుద్దేశ్యంతోనే రేవంత్ రెడ్డి నీటిని లిఫ్ట్ చేయడం లేదని ఆరోపించారు. తెలంగాణ రైతులను ఎండబెడుతూ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును సంతోషపెట్టేందుకు, పోలవరం ప్రాజెక్టుకు నీళ్లు పంపుతున్నారని విమర్శించారు. లక్ష క్యూసెక్కుల నీరు వృథాగా పోతున్న వాస్తవాన్ని తెలంగాణ సమాజానికి చూపించడానికి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను, ఇతర పార్టీ నాయకులను అడుగడు గునా పోలీసులతో అడ్డుకోవడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని దుయ్యబట్టారు. మేడిగడ్డ బ్యారేజీ గేట్లతో సంబంధం లేకుండానే, కేవలం పారుతున్న గోదావరి నీటిని లిఫ్ట్ చేసే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. తక్షణమే కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద మోటార్లు స్టార్ట్ చేసి, అన్నారం, సుందిళ్ల మీదుగా ఎల్లంపల్లికి నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. కేవలం రెండు పిల్లర్ల సాకు చూపి మొత్తం బృహత్తర ప్రాజెక్టును నిరుపయోగంగా మార్చడం దారుణమన్నారు.

### రివర్స్ పంపింగ్ ద్వారా ఎస్సారెస్పీకి నీళ్లు

మేడిగడ్డ బ్యారేజీతో ఎలాంటి సంబంధం లేకుండానే నీటిని ఎత్తిపోసే అద్భుతమైన ఇంజనీరింగ్ వ్యవస్థను కేసీఆర్ అప్పుడే సిద్ధం చేసి ఉంచారని ప్రశాంత్ రెడ్డి గుర్తుచేశారు. మేడిగడ్డ బ్యారేజీకి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లను ఆన్ చేస్తే చాలని, అక్కడ సిద్ధంగా ఉన్న పంపు హౌజ్ బటన్ నొక్కితే కాళేశ్వరం నీరు నేరుగా అన్నారం, సుందిళ్ల మీదుగా ఎల్లంపల్లికి చేరుతుందన్నారు. ఎల్లంపల్లి ద్వారా వరద కాలువ లోకి నీళ్లు పోసి రివర్స్ పంపింగ్ ద్వారా ఎస్సారెస్పీని నింపాలన్నారు. దీంతో కాకతీయ, సరస్వతి కాలువల ద్వారా నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలకు సాగునీరు అందించవచ్చు అన్నారు. రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఓట్టు పెట్టి మాట తప్పినందుకే రాష్ట్రంలో వర్షాలు కురవటం లేదు ఆరోపించారు. కాళేశ్వరం లో భాగంగా కేసీఆర్ ఇదివరకే కట్టి ఉంచిన కన్నెపల్లి పంప్ హౌస్ తో పాటు, అన్నారం పంపు హౌజ్, సుందిల్లా పంపు, హౌజ్,ఎల్లంపల్లి పంపు హౌజ్ ,మూడు కాళేశ్వరం రివర్స్ పంపింగ్ మోటార్లు,ప్యాకేజీ 21 మోటార్లను ఆన్ చేసి రైతులకు సాగునీరు అందించాలని వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోటార్లు ఆన్ చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులందరినీ కలుపుకొని కన్నెపల్లి పంప్ హౌస్, కాళేశ్వరం రివర్స్ పంపింగ్ మోటార్ల బటన్‌లను తామే స్వయంగా నొక్కి నీటిని విడుదల చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాగంపేట్ శేఖర్ రెడ్డి, కల్లెడ ఏలీయా, నాగధర్ రెడ్డి, బద్దం ప్రవీణ్ రెడ్డి, రాజా పూర్ణనంధం,బద్దం రవి, బద్దం అశోక్, ఆర్మూర్ మహేష్, ఏలేటి రమేష్, బోగా ఆనంద్, పర్శ దేవన్న, పాపాయి పవన్,గోపిడి సత్యనారాయణ, ఏనుగు రాజేశ్వర్, నవీన్, యూసుఫ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వనజారెడ్డి.. యోగాలో మేటి

- వరల్డ్ యోగాసన చాంపియన్‌షిప్‌లో ప్రతిభ
- ట్విస్టింగ్ యోగాసనంలో బంగారు పతకం




**మహబూబ్‌నగర్ :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన వనజారెడ్డి అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్‌పటేల్ పోలీసు అకాడమీలో ఏఎస్ఐ క్యాడర్‌లో ఉన్న వనజా అప్ప అకాడమీలో యోగా ట్రైనర్‌గా శిక్షణ ఇస్తున్నారు. ఇటు పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూనే యోగా.. మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో రాణిస్తున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. వనజారెడ్డి 2012లో గచ్చిబౌలిలో జరిగిన రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో అథ్లెటిక్స్‌లో రజత పతకం, 2014లో విశాఖపట్నంలో జరిగిన పోలీస్ మీట్‌లో 10 కిలో మీటర్ల నడకలో బంగారు పతకం పొందింది. అదే ఏడాది ఆదిలాబాద్(బాసర)లో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో రజతం, 2016లో కర్ణాటకలో జరిగిన జాతీయ స్థాయి యోగాలో బంగారు పతకం సొంతం చేసుకున్నారు. వైజాగ్‌లో జరిగిన పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో యోగాలో రజతం సాధించింది. 2017 జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో జరిగిన ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్ యోగా విభాగంలో బంగారు పతకం సాధించింది. 2018 పంజాబ్ రాష్ట్ర పటియాలో జరిగిన జాతీయస్థాయి యోగా పోటీల్లో రజతం పతకం అందుకున్నారు. 2018లో పోలీస్ సేవ పతకాన్ని అందుకున్నారు. అదే విధంగా 2019లో పలుసార్లు యోగా పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటింది. 2023లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తాడేపల్లిగూడెంలో జరిగిన పోటీల్లో సత్తాచాటింది. గోవాలో జరిగిన ఆరో నేషనల్ మాస్టర్స్ గేమ్స్‌లో పాల్గొని స్వర్ణ పతకం సాధించింది. గచ్చిబౌలి స్టేడియంలో పాన్ ఇండియా మాస్టర్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఫెడరేషన్ కప్ నేషనల్ మాస్టర్స్ క్రీడల్లో లాంగ్‌జంప్, హైజంప్, 800 మీటర్ల పరుగులో మూడు పతకాలు సాధించారు.

## పోరాటాలతోనే పెండింగ్ ప్రాజెక్టులకు మోక్షం



గద్వాల : పాలకుల నిర్లక్ష్యం వల్ల ఏళ్ల తరబడిగా ముందుకు సాగని ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండిం గ్ ప్రాజెక్టులకు పోరాటాలతోనే మోక్షం లభిస్తుం దని పెండింగ్ ప్రాజెక్టుల సాధన పోరాట జేఏసీ కో ఆర్డినేటర్, న్యాయవాది మధుసూదన్ బాబు అన్నారు. ఇందుకోసం ఈనెల 19వ తేదీన మహ బూబ్‌నగర్ న్యూటౌన్‌లోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విస్తృత రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. రౌండ్ టేబుల్ సమావేశం బ్రోచర్లను ఆదివారం పట్టణంలోని టీజేఎస్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మధుసూదన్ బాబు, నికర జలాల కేటాయింపు ఉన్న ఆర్డీఎస్, జూరాల వంటి ప్రాజెక్టు ద్వారా ఇ ప్పటికీ పూర్తిస్థాయిలో నీటి వినియోగం జరగక పోవడం పాలకుల వైఫల్యమేనన్నారు. వరద జలాల ఆధారంగా చేపట్టిన నెట్టెంపాడు, గట్టు, పాలమూరు-రంగారెడ్డి, నారాయణపేట- కొండగల్, చంద్రసాగర్-అమ్రాబాద్ ఎత్తిపోతల పథకా లకు సంబంధించి కాలువలు అందుబాటులో లే క నీరందుకునే పరిస్థితి లేదన్నారు. పథకాల పేర్లు మార్చడం, ఎస్టిమేషన్లు పెంచడం, వాయిదాలు వేయడం అలవాటుగా చేసుకున్న పాల కులు ఉమ్మడి పాలమూరు రైతులను ఎప్పటిక ప్పుడు వంచనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కాగా, 1997 జూన్ నెలలో మహబూబ్‌నగ ర్‌లో నిర్వహించిన కరువు వ్యతిరేక పోరాట మహాసభలో ప్రారంభ ఉపన్యాసం చేసిన ఆచార్య జయశంకర్ సాగునీటిపరంగా వివక్షకు గురైన మహబూబ్‌నగర్ జిల్లా దుస్థితి అర్థమైతే తెలంగాణ అసాంతం అర్థమవుతుందంటూ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం రైతులు, విద్యావంతులు, మైదావులు సంఘటిత పోరుకు సిద్దంకావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు ఆలూరు ప్రకాష్‌గౌడ్, ప్రభాకర్, ఎండీ సుభాన్, వాల్మీకి, వినోద్‌కుమార్, డాక్టర్ ప్రేమ్‌కుమార్, నాగన్న, కృష్ణ ఉన్నారు.

## కన్నమేస్తూ.. ఉన్నది దోచేస్తూ..

**మెదక్ :** మెతుకుసీమలో అడపాదడపా చోరీలు జరుగుతూనే ఉన్నాయి. తాళం వేసిన ఇళ్లు, వ్యాపార, వాణిజ్య దుకాణాలను దొంగలు లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఆభరణాలు, నగదు అందినకాడికి దోచుకుంటుండగా, పొలాల వద్ద నియంత్రికలను ధ్వంసం చేసి ఆయిల్ వంటివి ఎత్తుకెళ్తున్నారు. రాత్రి వేళ పోలీసులు గస్తీ చేపడుతున్నా వీటికి అడ్డుకట్ట పడటం లేదు.

**ముందుగా రెక్కీ చేపట్టి..**

దొంగలు ముందుగా తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి రెక్కీ చేపడుతున్నారు. రాత్రివేళ లోపలికి చొరబడి ఏవి దొరికితే అవి చోరీ చేస్తున్నారు. ఇటీవల బంగారం ధర పెరగడం, వాటిని ఇళ్లలోనే భద్రపర్చడం, శుభకార్యక్రమాలకు వెళ్లి వచ్చిన వారు పడకగదిలో దాచిపెడుతుండగా, పసిగట్టి ఎత్తుకెళ్తున్నారు.

**రికవరీ తక్కువే..**

ఆయా ఘటనల్లో బాధితులు పోగొట్టుకున్న సొత్తును అప్పగించడంలో జాప్యం జరుగుతోంది. గతేడాది జిల్లాలో రూ.2.43 కోట్లు విలువైన సొత్తు, నగదు చోరీకి గురవగా, కేవలం రూ.99 లక్షలే రికవరీ అయింది. ఈ సారి అదే పరిస్థితి. పోలీసులు ప్రత్యేక బృందాలతో విచారించి, నిందితులను పట్టుకుంటుండగా, పలు కేసుల్లో మాత్రమే సొత్తు కొంత మేర లభిస్తోంది. అప్పటికే నిందితులు ఎత్తుకెళ్లిన నగలను విక్రయిస్తున్నారు. నగదు ఖర్చు చేస్తున్నారు. దీంతో రికవరీ పూర్తిగా కావడం లేదు.

**ఉపాధి కరవై..**

జిల్లాలో ఉపాధి దొరకని వారు చోరీల బాట పట్టినట్లు విచారణలో తేలింది. జులాయిగా తిరిగేవారు, మద్యానికి బానిసైన వారు దొంగతనాలనే ఎంచుకున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఉపాధికని వచ్చిన ఇతర రాష్ట్రాల వారూ ఆయా ఘటనల్లో బాధ్యులు కావడం గమనార్హం. ఒక్కసారి అరెస్ట్ అయి జైలుకు వెళ్లి వచ్చిన వారు ఇదే పంథాను కొనసాగిస్తున్నారు. ఇటీవల జరిగిన పలు కేసుల్లో పాత నేరస్థులే ఎక్కువగా ఉంటున్న విషయం విచారణలో బయటపడింది.

**పకడ్బందీగా పెట్రోలింగ్: శ్రీనివాసరావు, ఎస్పీ**

దొంగతనాలు జరగకుండా ప్రతి ఠాణా పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. పట్టణ ప్రాంతాల్లో సీఐ స్థాయి అధికారి పెట్రోలింగ్ నిర్వహించేలా దృష్టిపెట్టాం. విహారయాత్రలకు, ఊరి విడిచి వెళ్లే వారు స్థానిక ఠాణాలో సమాచారం అందిస్తే దృష్టిసారిస్తాం. తాళాలు వేసినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇళ్లలో బంగారు, నగదును ఉంచొద్దు.

## బిజినెస్

### హోండా కారుపై రూ.2.15 లక్షల డిస్కౌంట్!



జూలై 2026 నెలలో హోండా కార్స్ ఇండియా.. ఎంపిక చేసిన కొన్ని కార్లపై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను, ప్రయోజనాలను ప్రకటించింది. ఇందులో నగదు తగ్గింపు, ఎక్స్‌చేంజ్ బోనస్, కార్పొరేట్ బెనిఫిట్స్ వంటి ప్రయోజనాలు ఉన్నాయి. అయితే ఈ ఆఫర్స్ కేవలం జూలై 31 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. హోండా ఎలివేట్ కారుపై కంపెనీ గరిష్టంగా రూ.2.15 లక్షల డిస్కౌంట్ అందిస్తోంది. ఇందులో రూ. 40,000 వరకు నగదు తగ్గింపు, రూ. 30,000 వరకు ఎక్స్‌చేంజ్ ప్రయోజనం, కార్పొరేట్ ఆఫర్లు, లాయల్టీ ప్రయోజనాలు ఉన్నాయి. సాధారణంగా హోండా ఎలివేట్ ధరలు రూ. 11.60 లక్షల నుంచి రూ. 16.16 లక్షల మధ్య ఉన్నాయి. అయితే ఇది దేశీయ విఫణిలో హ్యుందాయ్ క్రెటా , కియా సెల్టోస్ , టాటా సియెర్రా, మారుతి విక్టోరిస్, మారుతి గ్రాండ్ విటారా, రెనాల్ట్ డస్టర్‌లకు ప్రత్యర్థిగా ఉంటుంది. సెడాన్ల విభాగంలో కొత్త హోండా అమేజ్ కొనుగోలుపై రూ. 67,000 వరకు ప్రయోజనాలు లభిస్తున్నాయి. హోండా అమేజ్ సెకండ్ జనరేషన్ మోడల్ మీద రూ. 58,000 వరకు డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నాయి. అయితే హోండా సిటీ ఫేస్‌లిఫ్ట్ కొనుగోలుపైన ఎలాంటి తగ్గింపులు లేదు. ఎందుకంటే ఈ కారు ఇటీవలే షోరూమ్‌లలోకి వచ్చింది. చీశీవ: కంపెనీ అందించే డిస్కౌంట్స్ లేదా ప్రయోజనాలు నగరాన్ని బట్టి మారుతూ ఉంటాయి. కాబట్టి కొనుగోలుదారులు మీరు కొనే కారుపై ఎంత డిస్కౌంట్ లభిస్తుంది అనే వివరాలను ఖచ్చితంగా తెలుసుకోవడానికి సమీపంలోని డీలర్షిప్ సందర్శించాలి.

### ఒక్కసారిగా రూ.60 వేలు.. పెరిగిన విండ్సర్ ఈవీ ధర!

భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని.. ఎంజీ ఇండియా తన విండ్సర్ ఈవీ ధరలను పెంచింది. జూలై 2026 నుంచి అమల్లోకి వచ్చిన ఈ ధరల పెంపు అన్ని వేరియంట్లకు వర్తిస్తుంది. ఉత్పత్తి వ్యయాలు పెరగడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ఇటీవల కియా, టయోటా వంటి ఇతర వాహన తయారీ సంస్థలు కూడా తమ కార్ల ధరలను పెంచిన నేపథ్యంలో ఎంజీ కూడా ఇదే బాటలో నడిచింది. ఎంజీ విండ్సర్ ఈవీ మొత్తం ఐదు వేరియంట్లలో అందుబాటులో ఉంది. వీటిలో ఎక్స్‌సైట్ బేస్ వేరియంట్‌పై అత్యధికంగా రూ.60,000 పెంపు జరిగింది. దీంతో దీని ధర రూ.14.10 లక్షల నుంచి రూ.14.70 లక్షలకు చేరింది. ఎక్స్‌క్లూజివ్ వేరియంట్ ధర రూ.46,900 పెరిగి రూ.16 లక్షలకు చేరగా, ఎసెన్స్ వేరియంట్ కూడా అదే మొత్తంతో పెరిగి రూ.17 లక్షలకు చేరింది. ఎక్స్‌క్లూజివ్ ప్రో వేరియంట్ ధర రూ.52,000 పెరిగి రూ.17.90 లక్షలకు చేరుకుంది. టాప్ వేరియంట్ అయిన ఎసెన్స్ ప్రో ధర రూ.40,000 పెరిగి రూ.19 లక్షలుగా నిర్ణయించారు. మొత్తం మీద వేరియంట్‌లను బట్టి ధరల పెంపు 2.15 శాతం నుంచి 4.26 శాతం వరకు పెరిగిందని స్పష్టమవుతోంది. ధరల పెరుగుదల అమ్మకాలపై ప్రభావం చూపుతుందా?, లేదా? అనేది తెలియాల్సి ఉంది.

# అదానీ గ్రూప్ భారీ ఆసుపత్రి.. 1,000 బెడ్లు పేదలకు ఉచితం


పారిశ్రామిక దిగ్గజం అదానీ గ్రూప్ ఆరోగ్య రంగంలో మరో భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా సమీపంలోని న్యూ టౌన్ ప్రాంతంలో 2,000 పడకల సామర్థ్యంతో ఒక అత్యాధునిక ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారి వెల్లడించారు. ఇందులో సగం పడకలను అంటే 1,000 బెడ్లను పేద రోగులకు పూర్తిగా ఉచితంగా కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. గత శనివారం తన నియోజకవర్గం భవానీపూర్‌లో పౌర సమాజ ప్రతినిధులతో జరిగిన ఒక సమావేశంలో సీఎం సువేందు అధికారి మాట్లాడారు. తమ ప్రభుత్వం గత రెండు నెలల్లో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ, అదానీ గ్రూప్ ఆసుపత్రి ఏర్పాటుకు లిఖితపూర్వక హామీ ఇచ్చిందని స్పష్టం చేశారు. ఈ ఆసుపత్రిలో 1,000 పడకలను పేదల ఉచిత వైద్యానికి, మిగిలిన 1,000 పడకలను వాణిజ్య కార్యకలాపాలకు వినియోగిస్తారని ఆయన వివరించారు. అదానీ గ్రూప్ సామాజిక బాధ్యతలో (సీఎస్ఆర్) భాగంగా దేశవ్యాప్తంగా ఆరోగ్య రంగంలో పలు కార్యక్రమాలు చేపడుతోంది. గతంలో బీహార్‌లో అఖండ జ్యోతి ఆసుపత్రితో కలిసి 'అదానీ సెంటర్ ఫర్ ఐ డిసీజెస్'ను ప్రారంభించింది. ఢిల్లీలోని లేడీ హార్డింగ్ మెడికల్ కాలేజీలో కిడ్నీ సంబంధిత వ్యాధుల చికిత్స ప్రాజెక్టును కూడా విస్తరించింది. ఈ సందర్భంగా అదానీ




గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ మాట్లాడుతూ.. "ఒక వ్యక్తికి కంటిచూపు ఇవ్వడమంటే కేవలం వైద్యం అందించడం కాదు, వారి జీవితంలోకి ఆశ, ఆత్మవిశ్వాసం, గౌరవాన్ని తిరిగి తీసుకురావడం" అని అన్నారు. కోల్‌కతాలో ఏర్పాటు చేయనున్న ఈ కొత్త ఆసుపత్రి, అదానీ గ్రూప్ ఆరోగ్య సేవల విస్తరణలో ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలవనుంది.

# బంగారు అభరణాలపై రుణం తీసుకుంటున్నారా? ఈ పొరపాట్లు అస్సలు చేయొద్దు!

ఇటీవల కాలంలో బంగారం ధరలు రికార్డు స్థాయిలో పెరిగినప్పటికీ ప్రస్తుతం ధరలు క్రమంగా దిగి వస్తున్నాయి. అయితే బంగారానికి ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. మహిళలకు ధరించేందుకు వాడుకోవడమే కాకుండా కష్ట సమయాల్లో ఎంతగానో ఆదుకుంటుంది. అత్యవసరంగా నగదు అవసరమైన వారు తమ బంగారు ఆభరణాలను అమ్మకుండా వాటిని తాకట్టు పెట్టి గోల్డ్ లోన్ తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం విద్య, వైద్యం, వ్యాపార అవసరాలు, వ్యవసాయ పెట్టుబడులు లేదా ఇతర అత్యవసర ఖర్చుల కోసం చాలామంది గోల్డ్ లోన్‌ను ఎంచుకుంటున్నారు. బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు కూడా తక్కువ సమయంలో రుణం మంజూరు చేయడం వల్ల ఈ రుణాలకు డిమాండ్ మరింత పెరుగుతోంది. నిపుణుల వివరాల ప్రకారం.. బంగారంపై రుణాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఇటీవల విడుదలైన ఎక్స్‌పీరియన్ నివేదిక ప్రకారం, భారతదేశంలో రిటైల్ రుణాల వృద్ధికి ప్రస్తుతం గోల్డ్ లోన్లు ప్రధాన కారణంగా మారాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రిటైల్ రుణాల్లో గోల్డ్ లోన్ల వాటా 18 శాతంగా ఉండగా, 2026 నాటికి అది 41 శాతానికి చేరిందని నివేదిక చెబుతున్నాయి. గత ఐదేళ్లలో అంతర్జాతీయ మార్కెట్‌లో



బంగారం ధరలు దాదాపు 130 శాతం వరకు పెరగడం కూడా దీనికి ప్రధాన కారణంగా పేర్కొంది. బంగారం విలువ పెరగడంతో అదే ఆభరణాలపై రుణగ్రహీతలు మరింత ఎక్కువ మొత్తాన్ని పొందగలుగుతున్నా రు. ఇప్పుడు మీకు బంగారంపై ఎక్కువ రుణం లభించే అవకాశాల ఉన్నాయి. మీరు బ్యాంకుల్లో గానీ, ఇతర సంస్థల్లో గానీ బంగారంపై రుణం పొందాలనుకుంటే గతంలో కంటే అధిక మొత్తంలో రుణం మంజూరు చేసే అవకాశం ఉంది. 2024 జనవరి-మార్చి త్రైమాసికంలో గోల్డ్ లోన్ల పంపిణీ విలువ రూ.483 కోట్లుగా ఉండగా, 2026 ఇదే కాలానికి అది రూ.981 కోట్లకు పెరిగింది. మీరు మొదటిసారి బంగా రంపై రుణం తీసుకుంటున్నట్లయితే ఈ పొరపాట్లు అస్సలు చేయవద్దని సూచిస్తున్నారు నిపుణులు. వారు చేసే సాధారణ తప్పుల్లో ఒకటి గరిష్టంగా ఎంత రుణం వస్తుందనే అంశానికే ప్రాధాన్యత ఇవ్వడం. కానీ రుణం తీసుకునేటప్పుడు మొత్తం ఖర్చును కూడా పరిశీలించడం చాలా ముఖ్యం.

# ఇంగ్లండ్ కల చెదిరింది

## ఏడో టీ20 వరల్డ్‌కప్‌తో మురిసిన ఆస్ట్రేలియా..!








మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్లో అద్భుతం జరగలేదు. ఆరుసార్లు విజేత ఆస్ట్రేలియా జోరుకు తలొగ్గిన ఇంగ్లండ్ కప్‌ను అప్పగించింది. లార్డ్స్ మైదానంలో ఆల్‌రౌండ్ షోతో రెచ్చిపోయిన ఆసీస్ రికార్డు స్థాయిలో ఏడోసారి పొట్టి కప్‌ను ముద్దాడింది. ఆతిథ్య జట్టు నిర్దేశించిన 151 లక్ష్య ఛేదనలో బేత్ మూనీ(64), ఫొబె లిచ్‌ఫీల్డ్0(48) ఉతికేశారు. పవర్ ప్లేలోనే 62 కొట్టిన కంగారూ టీమ్.. 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. నాలుగోసారి పొట్టి కప్ ఫైనల్లో కంగుతిన్న ఇంగ్లండ్ సొంతగడ్డపై చెక్కుచెదరని రికార్డును చేజేతులా పోగొట్టుకుంది. ఐసీసీ ఈవెంట్లలో తామెంత ప్రమాదకరమో ఆస్ట్రేలియా మరోసారి చాటింది. ఫైనల్ వెళ్తే కప్ వదలేది లేదు అన్నట్టు ఆడే ఆసీస్.. ఏడోసారి టీ20 ప్రపంచకప్‌ను ఒడిసిపట్టింది. లీగ్ దశ నుంచి ఓటమెరుగని ఇంగ్లండ్‌ను సొంతగడ్డపై మట్టికరిపించిన కంగారూ టీమ్ తమ స్టయిల్లో విశ్వవిజేతగా నిలిచింది. ఆదివారం లార్డ్స్ మైదానంలో ఇంగ్లండ్‌ను బంతితో నిలువరించిన ఆస్ట్రేలియా బ్యాటతో రెచ్చిపోయింది. 151 పరుగుల మోస్తరు ఛేదనను ఆసీస్ దూకుడుగా మొదలెట్టింది. తొలి బంతినే బౌండరీకి పంపిన ఓపెనర్ జార్జియా వోల్(9)ను లారెన్ బెల్ బౌల్డ్ చేసి ఆదిలోనే బ్రేకిచ్చింది. కానీ, బిగ్ మ్యాచ్ ప్లేయర్ బేత్ మూనీ(64) ఒత్తిడికి లోనవ్వకుండా ఫొబె లిచ్‌ఫీల్డ్(48)తో కలిసి దంచేసింది. వీరిద్దరి ఉతుకుడుతో ఆసీస్ పవర్ ప్లేలో 62 పరుగులు చేసింది. శతక బాగస్వ?వ్యాం నెలకొల్పిన లిచ్‌ఫీల్డ్‌ను డీన్ బౌల్డ్ చేసింది. కానీ, అప్పటికే ఆసీస్ విజయం వాకిట నిలిచింది. ఎలీసా పెర్రీ(13 నాటౌట్) జతగా లాంఛనం ముగించాలనుకున్న మూనీ ఎల్బీగా వెనుదిరిగింది. గార్డ్‌నర్(5 నాటౌట్) బౌండరీతో ఆసీస్ ఏడు వికెట్లతో విజయం సాధించింది.

### బ్రంట్ అర్థ శతకంతో

టాస్ ఓడిన ఇంగ్లండ్‌కు ఫైనల్లో శుభారంభం దక్కలేదు. ఓపెనర్ అమీ జోన్స్(6)ను ల్యూసీ హామిల్టన్ ఔట్ చేయగా.. డేంజరస్ డాని వ్యాట్ హెడ్జ్(8) సైతం విఫలమైంది. టపటపా రెండు కీలక వికెట్లు పడిన వేళ.. కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్(58 నాటౌట్) బాధ్యతగా ఆడింది. ఒత్తిడిలోనూ ధనాధన్ ఆడిన అలలీసే క్యాప్సే(23) ఆసీస్ బౌలర్ల లయను దెబ్బతీసింది. అయితే.. గార్డ్‌నర్ వేసిన 9 ఓవర్లో క్యాప్సే 6, 4, 4 తో 16 రన్స్ పిండుకోగా స్కోర్ 60 దాటింది. అదే విధంగా ధాటిగా ఆడే క్రమంలో మొలినెక్స్ వేసిన బంతిని స్కూప్ చేయబోయి క్యాప్సే బౌల్డయ్యింది. ఆ షాక్ నుంచి తేరుకునేలోపే హీథర్ నైట్(2) వికెట్ల ముందు దొరికిపోయింది. అంతే.. ఇంగ్లండ్ కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయి. చూస్తుండగానే నాలుగు వికెట్లు పడినా.. కెప్టెన్ బ్రంట్ పట్టువదల్లేదు. ఫ్రెయా కెంప్(44 నాటౌట్)తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించింది. తొలుత సింగిల్స్, డబుల్స్ తీసిన కెంప్ కాస్త కుదురుకున్నాక బౌండరీలతో స్కోర్ వేగం పెంచింది. సథర్‌లాండ్ ఓవర్లో తను రెండు ఫోర్లు బాదగా స్కోర్ వందకు చేరింది. ధాటిగా ఆడి 37 బంతుల్లో హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిందీ జంట. మొలినెక్స్ వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో కెంప్ స్ట్రెయిట్ సిక్సర్‌తో ఆతిథ్య జట్టు 4 నష్టానికి 150 పరుగులు చేయగలిగింది.

## స్పోర్ట్స్

### క్వార్టర్ ఫైనల్లో జకోవిచ్.. ఫెదరర్ ఆల్‌టైమ్ రికార్డు బద్ధలు..!




వింబుల్డన్‌లో నొవాక్ జకోవిచ్ జోరు చూపిస్తున్నాడు. పురుషుల సింగిల్స్‌లో అతడు క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టాడు. ఆదివారం హోరాహోరీగా జరిగిన ప్రీ-క్వార్టర్స్ పోరులో రోమన్ సఫీల్లిన్(రష్యా)ను చిత్తు చేశాడు. ఈ విక్టరీతో టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్(=శీస్త్రవతీ ఖీవసవతీవతీ) ఆల్‌టైమ్ రికార్డును బద్ధలు కొట్టాడు జకో. వింబుల్డన్‌లో 106వ విజయంతో ఫెదరర్‌ను అధిగమించాడీ సెర్బియా స్టార్. ఏడుసార్లు వింబుల్డన్ ఛాంపియన్ జకోవిచ్ ఈసారి చెలరేగిపోతున్నాడు. 25వ గ్రాండ్‌స్లామ్‌పై గురి పెట్టిన జకో.. పురుషుల సింగిల్స్‌లో క్వార్టర్స్ చేరుకున్నాడు. రోమన్ సఫీల్లిన్(రష్యా) నుంచి గట్టి పోటీ ఎదురైనా చివరకు.. 7-6(6), 6-3, 3-6, 6-3తో గెలుపొందిన అతడు ఫెదరర్ పేరిట ఉన్న అత్యధిక విజయాల(105) రికార్డును తన వశం చేసుకున్నాడు. ఆదివారం సెంటర్ కోర్టులో రోమన్‌ను ఓడించడం ద్వారా ఈ మాజీ విజేత ఈ గ్రాస్ కోర్టు టోర్నీలో 106వ విజయం నమోదు చేశాడు. ఓపెన్ ఎరాలో ఆల్ ఇంగ్లండ్ క్లబ్‌లో ఇన్నేసి విక్టరీలు సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు.



# ‘అయ్యగారే నెం.1’ నినాదంపై అఖిల్ స్పందన.. నాకు నంబర్ వన్ కావాలనే లక్ష్యం లేదంటూ కామెంట్


అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ‘లెనిన్’ విడుదలకు సిద్ధమవుతోంది. జూలై 10న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా అఖిల్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ తన సినీ ప్రయాణం, అభిమానులతో ఉన్న అనుబంధం, కెరీర్‌పై తన ఆలోచనలను పంచుకుంటున్నారు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో “అయ్యగారే నెం. 1” అనే నినాదంపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో “అయ్యగారే నెం. 1c అంటూ వైరల్ అయిన అభిమాని గురించి మాట్లాడుతూ అఖిల్ ఆనందం వ్యక్తం చేశారు. ఒక అభిమాని తనపై చూపించిన ప్రేమ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎక్కడికి వెళ్లినా అందరూ ‘అయ్యగారు… అయ్యగారు’ అని పిలుస్తున్నారు. ఈ పేరు నాకు అభిమానులు ఇచ్చిన ప్రేమకు నిదర్శనం. నాన్న నాగార్జునకు ‘కింగ్’ అనే ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లే, నాకు ‘అయ్యగారు’ అనే పేరు సహజంగానే వచ్చేసింది. ఇది నాకు ఎంతో ప్రత్యేకమైన గుర్తింపు” అని అఖిల్ చెప్పారు. అభిమానులు తరచూ “అయ్యగారే నెం. 1c అని అనడం గురించి స్పందిస్తూ అఖిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిజం చెప్పాలంటే ‘నంబర్ వన్’ కావాలనే లక్ష్యం నాకు లేదు. నంబర్ వన్ అనేది ప్రతి ఒక్కరి అభిప్రాయం మీద ఆధారపడి ఉంటుంది. ఒకరికి నంబర్ వన్ అనిపించే వ్యక్తి, మరొకరికి కాకపోవచ్చు. అందుకే ఆ పోలికల గురించి నేను ఎక్కువగా ఆలోచించను” అని స్పష్టం చేశారు. తనపై అభిమానులు చూపిస్తున్న ప్రేమ తనకు మరింత బాధ్యతను పెంచుతుందని అఖిల్ అన్నారు. అభిమానులు నాపై ఇంత ప్రేమ చూపిస్తున్నప్పుడు, వారి అంచనాలను అందుకోవాలనే బాధ్యత కూడా నాపై ఉంటుంది. వారి ప్రేమ, ఉత్సాహం నాకు మరింత కష్టపడేలా ప్రేరణ ఇస్తాయి. వారిని ఎప్పుడూ నిరాశపరచకూడదనేదే నా ప్రయత్నం అని చెప్పారు. తెలుగు సినీ అభిమానుల్లో కొన్ని ప్రత్యేక నినాదాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని చెబుతూ, “జై బాలయ్య” తరహాలో “అయ్యగారే నెం. 1” కూడా తనతో ఎప్పటికీ ముడిపడి ఉండిపోతుందని అఖిల్ ఆనందం వ్యక్తం చేశారు. ఇంటర్వ్యూలో తన గత చిత్రాలైన ‘హలో’, ‘మిస్టర్ మజ్ను’, ‘మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్’ గురించి కూడా అఖిల్ మాట్లాడారు. ఆ సినిమాల్లో తాను పోషించిన పాత్రలు మహిళలను గౌర వించే యువకులుగా ఉండటం తనకు ఎంతో నచ్చిందన్నారు. ముఖ్యంగా ‘మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్’ చిత్రంలోని హర్ష పాత్ర గురించి మాట్లాడుతూ, ఆ పాత్రలో ఉన్న విలువలు ప్రతి అమ్మాయి కోరుకునే లక్షణాలు. అలాంటి పాత్ర చేయడం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది అని తెలిపారు.



# ఓఆర్ఆర్ వద్ద పది ఎకరాలు కొనొచ్చు

సత్యదేవ్ హీరోగా వచ్చిన లేటేస్ట్ మూవీ రావు బహదూర్. ఈ నెల 3న థియేటర్లలో రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సక్సెస్ టాక్‌తో దూసుకెళ్తోంది. ఈ చిత్రంలో సత్యదేవ్‌కు జంటగా దీపా థామస్ హీరోయిన్‌గా మెప్పించింది. ఈ మూవీకి కేరాఫ్ కంచరపాలెం ఫేమ్ వెంకటేష్ మహా దర్శకత్వం వహించారు. మహేశ్ బాబు–నమ్రతా శిరోద్కర్ జీఎంబీ ఎంటర్‌టైన్ మెంట్ సమర్పణలో ఏ ప్లస్ ఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్స్ చింతా గోపాలకృష్ణా రెడ్డి, అనురాగ్ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించారు. ఈనెల 3న థియేటర్లలో రిలీజైన ఈ ?సినిమాకు తొలిరోజు నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుంటోంది. హిట్ టాక్ రావడంతో జనాలు థియేటర్లకు క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలోనే మూవీ టీమ్ హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ ఈవెంట్‌కు హాజరైన సత్యదేవ్ తన సినిమాల గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. గతంలో తన మూవీస్ చాలా నిరాశ పరిచాయని అన్నారు. రావు బహదూర్ లాంటి గొప్ప సినిమాను చూస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సత్యదేవ్ మాట్లాడుతూ..’ గతంలో నా సినిమాలు వచ్చినప్పుడు .. ఇది వర్కవుట్ అవుతుందని చెప్పేవారు. అంతేకాదు ఈ మూవీ హిట్ అయితే మీరు ఓఆర్ఆర్ వద్ద ఓ పది ఎకరాలు కొనొచ్చు అనేవారు. నాకు డిసప్పాయింట్‌మెంట్ అనేది కొత్త కాదు. దాంతో నేను, మహా సహజీవనం చేస్తుంటాం. సక్సెస్ అనేది కొత్త. ఈ రోజు సక్సెస్ వచ్చింది అనే పాయింట్ కంటే.. ఈ సినిమా జనాలు చూడకపోతే ఒక గొప్ప చిత్రాన్ని కోల్పోతారనే ఫీలింగ్ వచ్చింది. ఈ మూవీ జనాలు చూస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది’ అని అన్నారు.






# ‘ఫౌజీ’ విజువల్స్ చూసి మైండ్ బ్లాక్ అయింది..

## ప్రభాస్ సినిమాపై నాగవంశీ షాకింగ్ కామెంట్స్!

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, ‘సీతారామం’ ఫేమ్ దర్శకుడు హను రాఘవపూడి కాంబినేషన్‌లో రాబోతున్న హిస్టారికల్ పీరియడ్ వార్ అండ్ లవ్ డ్రామా ‘ఫౌజీ’పై రోజురోజుకూ అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. హను రాఘవపూడి కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో మైత్రి మూవీ మేకర్స్ సంస్థ ఈ పాన్-ఇండియా విజువల్ వండర్‌ను నిర్మిస్తోంది. వచ్చే వింటర్ కానుకగా, డిసెంబర్ 2026లో ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే, తాజాగా ఈ సినిమాకు సంబంధించి ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ పంచుకున్న ఒక క్రేజీ అప్‌డేట్ ప్రభాస్ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పిస్తోంది. ఒక ఇంటర్వ్యూలో నాగవంశీ మాట్లాడుతూ.. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత రవిశంకర్ తనకు ‘ఫౌజీ’ సినిమాకు సంబంధించిన కొన్ని రషెస్ చూపించారని, అవి చూశాక తనకు మైండ్ బ్లాక్ అయిందని నాగవంశీ పేర్కొన్నారు. చిత్ర యూనిట్ ఈ సినిమాను మనం ఊహించని రేంజ్‌లో, ఒక సరికొత్త హాలీవుడ్ లెవెల్‌లో తెరకెక్కిస్తోందని ఆయన ప్రశంసల వర్షం కురిపించారు. నాగవంశీ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో నిమిషాల్లో వైరల్‌గా మారడంతో, ప్రభాస్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వెంటనే సినిమా ప్రమోషన్స్ షురూ చేయాలని, అఫీషియల్ టీజర్ లేదా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయాలంటూ ఫ్యాన్స్ నెట్టింట ట్రెండ్ చేస్తున్నారు. ఈ అద్భుతమైన చిత్రంతో సోషల్ మీడియా సెన్సేషన్ ఇమాన్వి హీరోయిన్‌గా వెండితెరకు పరిచయమవుతుండటం విశేషం. అలాగే బాలీవుడ్ దిగ్గజ నటులు మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, సీనియర్ నటి జయప్రద, రాహుల్ రవీంద్రన్, చైత్ర జె. ఆచార్ వంటి భారీ తారాగణం ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించబోతుందో చూడాలి.



# ‘రౌడీ జనార్దన’లో బాలీవుడ్ భామ.. లైగర్ బ్యూటీతో మళ్లీ రౌడీ స్టార్ రొమాన్స్?

టాలీవుడ్ సెన్సేషన్ విజయ్ దేవరకొండ, క్రేజీ డైరెక్టర్ రవి కిరణ్ కోలా కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవేటెడ్ మూవీ ‘రౌడీ జనార్దన’ గురించి రోజుకో ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. పక్కా గ్రామీణ నేపథ్యంలో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ సరసన జాతీయ అవార్డు గ్రహీత, స్టార్ హీరోయిన్ కీర్తి సురేశ్ కథానాయికగా నటిస్తుండటంతో అంచనాలు అప్పుడే ఆకాశాన్ని తాకుతున్నాయి. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి సోషల్ మీడియాలో ఒక క్రేజీ అప్‌డేట్ తెగ హల్‌చల్ చేస్తోంది. ఈ చిత్రంలో ఒక అదిరిపోయే మాస్ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నారట. ఈ స్పెషల్ సాంగ్‌లో విజయ్ దేవరకొండతో కలిసి బాలీవుడ్ బ్యూటీ అనన్యా పాండే స్టెప్పులు వేయబోతున్నట్లు గట్టిగా వినిపిస్తోంది. గతంలో వీరిద్దరూ ‘లైగర్’ సినిమాలో కలిసి నటించిన సంగతి తెలిసిందే, ఒకవేళ ఈ వార్త నిజమైతే మరోసారి ఈ జోడి వెండితెరపై సందడి చేయడం ఖాయంగా కనిపిస్తోంది. మరి ఈ స్పెషల్ సాంగ్ ఆఫర్‌కు అనన్య గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా లేదా అనేది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే. ఇదిలా ఉంటే.. ఈ సినిమాలో వచ్చే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ ప్రేక్షకులకు పూనకాలు తెప్పించేలా ఉంటాయని ఇన్సైడ్ టాక్. ముఖ్యంగా ఈ ఫ్లాష్ బ్యాక్‌లో విజయ్ దేవరకొండ మునుపెన్నడూ లేని విధంగా ఫుల్ యాక్షన్ మోడ్‌లో ఊరమాస్ లుక్‌తో కనిపించబోతున్నాడట. ఇందులో వచ్చే యాక్షన్ సీక్వెన్సులు సినిమా మొత్తానికే మేజర్ హైలైట్‌గా నిలుస్తాయని చిత్ర యూనిట్ భావిస్తోంది. మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఈ సినిమాలో సీనియర్ యాంగ్రీ యంగ్ మ్యాన్ రాజశేఖర్ ఒక కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆయన పాత్రతో పాటు లుక్ కూడా ఇప్పటివరకు మనం చూడని రీతిలో సరికొత్తగా, ఎంతో పవర్‌ఫుల్‌గా డిజైన్ చేశారట. మొత్తానికి భారీ తారాగణం, అదిరిపోయే యాక్షన్ ఎలిమెంట్స్, విలేజ్ బ్యాక్‌డ్రాప్ స్టోరీతో తెరకెక్కుతున్న ‘రౌడీ జనార్దన’ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులను సృష్టిస్తుందో చూడాలి.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,